
మాగుంట సుబ్బరామి రెడ్డి

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 235 • పేజీలు : 8 • శనివారం 18 మే 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


◆ మేం హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నాం
◆ ఇండియా కూటమి బలహీనతే మా బలం
◆ రామాలయాన్ని బుల్‌డోజర్లతో కూలుస్తామంటున్నారు...
◆ అలాంటి వారికి ఓటర్లు బుద్ధి చెప్పాలి
◆ బుల్‌డోజర్ల ఉపయోగం యోగి నుంచి తెలుసుకోవాలి
◆ ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారు..
◆ మహిళలు, రైతుల కోసం ఎన్నో పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకోనున్నాం..
◆ 500 ఏళ్ల తర్వాత రామాలయం కల సాకారమైందంటే దానికి ప్రజల ఓటు బలమే
◆ కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుంది..







## బిజెపి విజయాన్ని ఆపలేరు

◆ యూపి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ విమర్శలు

**లక్నో,మే 17 :** రాయబరేలి ప్రజలు ప్రధానిని ఎన్నుకుంటారంటూ కాంగ్రెస్ నేత ఒకరు చెప్పడాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం 'హ్యాట్రిక్' సాధించి తీరుతుందని అన్నారు.ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారని అన్నారు. 'ఇండియా' కూటమి నేతలు ఒక్కొక్కరే జారుకుంటున్నారని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ రాజకుమారుడు

మిగతా 7లో

## అమేథీ నుంచే రాజకీయ ఓనమాలు

◆ ఈ ప్రాంతంతో నాకు విడదీయరాని అనుబంధం
◆ అమేథీతోనే ఉన్నాను..ఉంటాను కూడా..
◆ ఎప్పటికీ అమేథీ ప్రజల వెన్నంటి ఉంటాను..
◆ రాజ్యాంగాన్ని తుడిచిపెట్టే శక్తి ఎవరికైనా ఉందా?
◆ రాజ్యాంగం కనుమరుగైతే ప్రభుత్వ రంగమనేదే ఉండదు
◆ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ ఉద్వేగం



**అమేథీ,మే 17 :** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అమేథీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమేథీ నుంచే తాను రాజకీయాలు నేర్చుకున్నానని, తాను వారితోనే ఉన్నానని, ఉంటానని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలో కాంగ్రెస్, ఇండియా కూటమి అభ్యర్థి కేఎల్ శర్మ తరపున శుక్రవారం నాడు ఎన్నికల ప్రచార సభలో రాహుల్ పాల్గొన్నారు. రాహుల్‌తో

మిగతా 7లో



## రాష్ట్రంలో దాడులు దారుణం

◆ విశాఖలోనూ ప్రశాంతతను దెబ్బతీసారు..
◆ పిన్నెల్లి అరెస్ట్‌తోనే పల్నాడులో శాంతి
◆ పోలీసులు సరిగా వ్యవహరించకపోవడంతోనే సమస్యలు
◆ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

**అమరావతి, మే 17 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో పోలింగ్ అనంతరం వైసీపీ దాడులపై తెలుగు దేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం

మిగతా 7లో

## రెండోరోజూ లాభాల్లో మార్కెట్లు



**ముంబై,మే 17 :** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 253 పాయింట్లు లాభపడి 73917 వద్ద, నిఫ్టీ 62 పాయింట్లు లాభపడి 22466 పాయింట్ల వద్దకు చేరుకుంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 139 పాయింట్లు వృద్ధి చెంది 48,116 వద్ద ఉండగా, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ ఏకంగా 452 పాయింట్లు పెరిగి 51,605

మిగతా 7లో

## భారీగా తగ్గిన పెట్రోల్ ధరలు




**న్యూఢిల్లీ,మే 17 :** పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా తగ్గాయి. అయితే ఇది మన దేశంలో కాదు. పొరుగు దేశం పాకిస్థాన్ లో. అవును పాకిస్థాన్ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా తగ్గించింది. దీంతో అక్కడ ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. పాక్ ప్రభుత్వం లీటర్ పెట్రోల్ ధరపై రూ.15.39 తగ్గించింది. డీజిల్ పై లీటరుకు రూ.7.88 తగ్గించింది. ప్రస్తుతం పాకిస్థాన్‌లో లీటర్

మిగతా 7లో

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

**హైదరాబాద్,మే 17 (ఆంధ్రపత్రిక):** కొద్ది రోజుల విరామం తరవాత తెలంగాణ మంత్రి వర్గం శనివారం సమావేశం అవు తోంది. పార్లమెంట్ ఎన్నిక లనేపథ్యంలో ప్రభుత్వ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. కోడ్ కారణంగా ఏ పనీ చేయ లేక పోయారు. ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు సిఎం రేవంత్, మంత్రులు సచివాలయం

మిగతా 7లో



## వివేకా హత్య కేసు..

కడప కోర్టుపై సుప్రీం స్టే



**న్యూఢిల్లీ,మే 17:** సుప్రీంకోర్టులో వైసీపీ అధినేత, సీఎం వైయస్ జగన్‌కు మరో ఎదురు దెబ్బ తగిలింది. వైయస్ వివేకా హత్య

మిగతా 7లో

## తిరుమలలో భక్తుల రద్దీ

◆ జోరువానలోనూ క్యూలో ఎదురుచూపులు ◆ దాదాపు రెండు గంటల పాటు వర్షం



**తిరుమల,మే 17 (ఆంధ్రపత్రిక):** తిరుమలకు భక్తులు పోటెత్తారు. వేసవి సెలవుల దృష్ట్యా ఏడు కొండలపై ఎటు చూసినా భక్తజన సందోహం కనిపిస్తోంది. అనూహ్యంగా పెరిగిన రద్దీతో సామాన్య భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు 24 గంటల సమయం పడుతోంది. మరోవైపు జోరువాన కూడా భక్తులను అడ్డుకుంటోంది. అయినా స్వామి దర్శనం కోసం క్యూలో పాట్లు

మిగతా 7లో



## కోర్టుకు హాజరైన అవినాష్

- తదుపరి విచారణ జూన్ 11కు వాయిదా

**హైదరాబాద్,మే 17 (ఆంధ్రపత్రిక):** వివేకానంద రెడ్డి హత్య కేసు విషయంలో జగన్ సోదరి షర్మిల, వివేకా కూతురు సునీతలు

మిగతా 7లో

## పోలింగ్ అనంతర ఘటనలపై తక్షణ చర్యలు

◆ ఈసి ఆదేశాలు వెంటనే పాటించాలి
◆ రాజంపేట డిఎస్పీ చైతన్య అక్రమాలను ఆపాలి
◆ పల్నాడులో మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోండి
◆ తెలుగుదేశం నేత కనకమేడల డిమాండ్



**అమరావతి, మే 17 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో పోలింగ్ తర్వాత జరిగిన ఘటనలపై ఎన్నికల కమిషన్ ఆదేశాలు వెంటనే అమల్లోకి తీసుకు రావాలని ఏపీ ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు

మిగతా 7లో

## క్షేత్రస్థాయి పర్యటనలకు సీఈవో మీనా

◆ స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, కౌంటింగ్ ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం..
◆ హింసాత్మక ఘటనలకు కారణమైన కొందరు నేతలు అరెస్టులు జరిగే అవకాశం..
◆ సిట్ నివేదిక ఆధారంగా కేంద్ర ఎన్నికల సంఘం తదుపరి చర్యలు



**అమరావతి, మే 17 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో పోలింగ్ తర్వాత చోటుచేసుకున్న హింసాత్మక ఘట నలపై ఈసీ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రాథమిక విచారణ పూర్తిచేసింది. ప్రాథమిక విచారణకు సంబంధించిన నివేదికను సీఈవో కార్యాలయం కేంద్ర ఎన్నికల

మిగతా 7లో

## మానవత్వం మరచిన తనయులు



◆ ఆస్తి పంపకాల్లో తేడాతో రెండ్రోజులు తల్లి దహన సంస్కారాలు నిలిపివేత
◆ చివరకు పంచాయితీ తెగడంతో దహనం
◆ సూర్యాపేట జిల్లాలో కలచివేసిన ఘటన

**సూర్యాపేట,మే 17 (ఆంధ్రపత్రిక):** మానవత్వం మంట కలిసిపోతుంది. మానవ సంబంధాలు, విలువలు రోజురోజుకు దిగజారుతూ అంతరించి పోతున్నాయి. కుటుంబ సభ్యుల

మిగతా 7లో

## నేటి నుంచి ఏపీలో మరిన్ని వర్షాలు



◆ బెజవాడను ముంచెత్తిన వాన...
◆ వరదలతో పొంగిన పొలాలు
◆ ఒక్కసారిగా వాతావరణంలో పెను మార్పులు

**అమరావతి, మే 17 (ఆంధ్రపత్రిక):** ఏపీలో రాయలసీమతో పాటు దానికి ఆనుకుని ఉన్న ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం కొన సాగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో మరిన్ని వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుంచి కొమోరిన్ ప్రాంతం

మిగతా 7లో

## మళ్లీ వైసిపిదే అధికారం



◆ ఎన్నికల్లో మళ్లీ విజయం సాధించబోతున్నాం..
◆ పాజిటివ్ ఓటు కారణంగానే పోలింగ్ శాతంలో పెరుగుదల
◆ ఎన్నికల హింసకు కారణం ఈసి వైఫల్యమే : సజ్జల

**అమరావతి, మే 17 (ఆంధ్రపత్రిక):** ఎన్నికల్లో విజయంపై తాము పూర్తి విశ్వాసంతో ఉన్నామని.. గత ఎన్నికల్లో గెలిచిన

మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# స్వర్గానికి నిచ్చెనలు!

'ఉట్టి కొట్టలేని అమ్మ స్వర్గానికి నిచ్చెనలు వేసింది' అన్న చందంగా, భూమిపై బతకడం చేతకాని మనిషి అంతరిక్షంలో కాలనీలు కట్టి కాపరం చేస్తానంటున్నాడు. ఆ దిశగా ఆధునిక మానవుడు పరిశోధనలు ముమ్మరం చేస్తున్నాడు.కానీ,అది అంత తేలిక కాదు,పైగా మనిషిని మనిషే చంపుకొని తినే దారుణమైన పరిస్థితులు వస్తాయని కొందరు శాస్త్రవేత్తలు భయపడుతున్నారు. కరోనా వంటి ఊహాతీతమైన వ్యాధులు వచ్చి,మనిషిని పట్టి పీడిస్తున్నాయి. భవిష్యత్తులో ఇంకా ఎటువంటి వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుందోనని మనిషి భయపడుతూనే ఉన్నాడు. భూమి నుంచి దూరంగా వెళ్ళి, వేరే స్పేస్‌లో జీవించవచ్చు అనే విశ్వాసాన్నీ మనవాడు పెంచుకుంటున్నాడు. ఇది కొత్తగా పుట్టిన కోరిక కాదు.ఎప్పటి నుంచో మనిషి ఆలోచిస్తున్నాడు. కరోనా కాలానికి ముందే కొందరు శాస్త్రవేత్తలు అంతరిక్ష జీవనాన్ని ప్రచారంలోకి తెచ్చారు. సాధ్యాసాధ్యాలపై విస్తృతంగా అధ్యాయనాలు జరుగుతూనే ఉన్నాయి.కొత్త ప్రపంచంలోకి అడుగు పెడదాం,కొత్త లోకాల్లో విహరిద్దాం అని మనిషి ఎప్పటి నుంచో కలలు కంటున్నాడు. భూమిపై ఏదైనా విపత్తు వచ్చినా, పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా వసతులు, వనరులు సరిపోకపోయినా! పైకెళ్లి జీవించాలనే ఆలోచనలకు శాస్త్రవేత్తలు మరింత పదునుపెడుతున్నారు. అంగారక గ్రహం లేదా చంద్రమండలంపై కాలనీలు నిర్మంచి జీవించవచ్చు అని శాస్త్రవేత్తలు ఇప్పటికే గుర్తించారు కూడా! భూమి నుంచి ఆహారాన్ని పంపించే పరిస్థితులపైనా దృష్టి సారిస్తున్నారు.ఇవ్వన్నీ సాధించడానికి సుదీర్ఘకాలం వేచి చూడాల్సిందేనని అర్థం చేసుకోవాలి. ఆ మధ్య ఎడిన్ బర్గ్ యూనివర్సిటీకి చెందిన చార్లెస్ కొకెల్ కొత్త సిద్ధాంతాన్ని తెరపైకి తెచ్చారుపాత విషయాలను కొన్నింటిని గుర్తు చేశారు. నిజంగా భూమి నివాసయోగ్యం కానప్పుడు అంతరిక్షం వైపు చూడవచ్చు. కానీ,దానిని సాధించాలంటే ఇంకా ఎన్నో పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని ఆయన చెబుతున్నారు. 19వ శతాబ్దంలో నార్త్ వెస్ట్ పాసేజ్ ను వెతకాడానికి కెప్టెన్ సర్ జాన్ ఫ్రాంక్లిన్ బయలుదేరారు. సాంకేతిక సమస్య తలెత్తడంతో దారి తప్పారు. అత్యుత్తమ సాంకేతికత అందుబాటులో ఉన్నా, వారంతా ఒకరినొకరు చంపుకుతినే దారుణమైన దుస్థితి వచ్చిందని ప్రొఫెసర్ చార్లెస్ కొకెల్ గుర్తుచేస్తున్నాడు. అంతరిక్షంలో కూడా అటువంటి పరిస్థితులు వస్తాయని హెచ్చరిస్తున్నాడు. వనరులు,వసతులతో పాటు ఆహార కొరత ప్రధాన సమస్యగా నిలుస్తుందని ఆయన భావిస్తున్నాడు. డాక్టర్ కామెరన్ స్మిత్ కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాడు. అంతరిక్షంలో మానవ మనుగడ వేళ్లూనుకోవాలంటే? వ్యవసాయ వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఎడిన్ బర్గ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు గట్టిగా చెబుతున్నారు. గ్రహాంతర వాసుల కోసం వెతుకులాట కూడా ఇప్పటికే మొదలైంది. అంతరిక్షంలోకి వెళ్లబోయే ముందు,ఈ భూమిని పవిత్రంగా, పచ్చగా కాపాడుకోవడం ముఖ్యం. స్వార్థం శృతిమించి, కోరికలు,విలాసాలు ఆకాశాన్ని అంటిన ఆధునిక మానవుడు సహజ వనరులను ధ్వంసం చేసుకుంటూ వెళ్తున్నాడు. తత్ఫలితంగా అడువులు అంతరించి పోతున్నాయి, జీవనదులు ఇంకిపోతున్నాయి. భూమి క్రుంగిపోతోంది, సముద్ర మట్టాలు పెరిగి పోతున్నాయి. అగ్ని గోళాలు బద్దలైపోతున్నాయి. ఒక్కటేమిటి? విశ్వస్వరూపమే మారిపోతోంది.ప్రకృతిని అందినకాడికి అంతం చేసుకుంటూ వెళ్తున్న క్రమంలో రుతువుల గమనం మారిపోయింది. భూమి వేడెక్కిపోతోంది. అతివృష్టి అనావృష్టి, ప్రకృతి వైపరీత్యాలు ప్రబలి పోయాయి. ఆణువణువూ కాలుష్య కాసారంగా మారింది.పీల్చే గాలి, త్రాగే నీరు,తినే ఆహారం అంతా కలుషితమై పోయింది. ఇంటాబయటా అంతా కాలుష్యమే. దీనికి ముందుగా మనిషి మనసే అత్యంత కలుషితమై పోయింది. అందుకే, కొత్త కొత్త వింత వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. మంచినీరే కాదు, మంచిగాలి కూడా కొనడానికి కూడా దొరకని దుస్థితి వచ్చేసింది.పల్లెల ముఖచిత్రం మారిపోయింది. చేతివృత్తులు ఎగిరిపోయాయి. వ్యవసాయ విధానమే మారిపోయింది. ఆహార రక్షణపై శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. అంతరిక్షానికి ఆహార సరఫరా సంగతి తర్వాత చూద్దాం. ముందుగా, భూమిపై పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఆహార ఉత్పత్తి జరగడమే ప్రమాదంలో పడింది. ఆధునిక మానవుడు ఎక్కడ కాలు పెడితే అక్కడ భస్మమై పోతోంది. భూమిని పాడుచెయ్యడమే కాక, గ్రహాలను సైతం పాడు చెయ్యడానికి మనిషి తయారవుతున్నాడని కొందరు శాస్త్రవేత్తలు, మేధావులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో, కరోనా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు ప్రబల కుండా చూడడం శాస్త్రవేత్తల ప్రథమ కర్తవ్యం. ప్రకృతిని, భూభాగాన్ని రక్షించు కోవడం మానవాళి ప్రాథమిక అవసరం. సహజ వనరులను నిలబెట్టు కోవడం అత్యంత ముఖ్యమైన అంశం. వీటన్నిటిపై దృష్టి సారించడమే అందరి తక్షణ కర్తవ్యం. సమాంతరంగా అంతరిక్ష పరిశోధనలు కొనసాగించుకో వచ్చు. అన్నిం టి కంటే ముందుగా, మంచి వైపు మనిషి మారితే? అంతా మంచే జరుగుతుందని విశ్వసిద్దాం.

# అత్యున్నత పీఠాన్నధిరోహించిన ఆంధ్రుడు డా:సంజీవరెడ్డి



మనిషి జీవితంలో ఒడిదుడుకులు సర్వసామాన్యం. రాజకీయం కావచ్చు, వ్యాపారం కావచ్చు, వ్యవసాయం కావచ్చు, ఉద్యోగం కావచ్చు. ఆటుపోటులను తట్టుకోవలసిందే. వాటిని తట్టుకోగల శక్తి సామర్థ్యాలు కలవారు సమాజంలో రాణిస్తారు. ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు. 1952లో శాసనసభ్యునిగా గెలవలేక ఓటమి పాలైనా, 1977లో అదే పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజకీయరంగంలో ఆయనకు ఎదురైనన్ని ఒడిదుడుకులు మరొకరికి ఎదురై ఉండవు. స్వాతంత్ర్యాభిలాష గల ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఆయన మూడుసార్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమితులు కావటం, రెండుసార్లు పార్లమెంటు స్పీకరుగా బాధ్యతలు చేపట్టటం, రెండుసార్లు యం.పి.గా, మూడుసార్లు యం.యల్.ఎ.గా గెలుపొందటం, కేంద్రమంత్రిగా, అఖిల భారత కాంగ్రెసు పార్టీ అధ్యక్షులుగా కొనసాగటం వెనక ఆయన పోరాట పటిమ దాగుంది. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు గాని, శాశ్వత మిత్రులు గాని ఉండరనటానికి డా:నీలం సంజీవరెడ్డి జీవితం నిదర్శనం. 1913 మే 19న సంజీవరెడ్డి అనంతపురం జిల్లా ఇల్లూరులో జన్మించారు. సుబ్బమ్మ, చిన్నపరెడ్డి వారి తల్లిదండ్రులు. ఇరవై ఏళ్ళు నిండక ముందే చదువుకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యసమరంలోకి దూకారు. మహాత్మాగాంధీ ప్రసంగాలు ఆయన్ని ఎక్కువగా ప్రభావితం చేశాయి. 1921లోనే గాంధీజీ ప్రసంగాలు సంజీవరెడ్డి విన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవటం ప్రారంభించారు. 1936లో రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. 1939లో హిందూపూర్‌లో రాజకీయ పాఠశాల నడిపారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. 1940-1945 మధ్య వివిధ ఉద్యమాల్లో పాల్గొని జైలు జీవితం కూడా గడిపారు. జైలు నుంచి విడుదలైన కొన్ని రోజులకే అవిభక్త మద్రాసు రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. అనంతపురం నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. విజయం సాధించారు. 1947లో రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా నియమితులయ్యారు. 1949లో ఏర్పాటైన కుమారస్వామి రాజా మంత్రివర్గంలో సభ్యునిగా చేరి, ప్రొహిబిషన్, గృహనిర్మాణం, అటవీ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1952లో మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పుడు అనంతపురం శాసనసభా స్థానం నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. 1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కావటం, టంగుటూరి ప్రకాశం ముఖ్యమంత్రిగా నియమితులు కావటంతో ఆ మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా నియమితులై, రవాణా, పి.డబ్లియు.డి. శాఖలను నిర్వహించారు. 1953లో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా గెలుపొందారు. 1955లో మధ్యంతర ఎన్నికలు జరిగినప్పుడు కూడా శ్రీకాళహస్తి నుంచే గెలిచారు. 1955 నాటి బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతూ హెూం శాఖను నిర్వహించారు. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటం, మొట్టమొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టటం జరిగింది. 1957 నాటికి తెలంగాణ జిల్లాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపటంతో తెలంగాణా వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించటం కోసం మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేయవలసి వచ్చింది. 1957లో కూడా సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1958లో శాసన మండలి ఏర్పాటు చేశారు. బస్సు రూట్లను జాతీయ చేయటంతో కినుక వహించిన బస్సుల యాజమాన్యం న్యాయస్థానాన్ని ఆశ్రయించటం, వారికి అనుకూలంగా న్యాయస్థానం తీర్పు ఇవ్వటంతో కినుక వహించిన సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. 1960లో ఏ.ఐ.సి.సి. అధ్యక్షులుగా నియమితులయ్యారు. 1962లో మళ్ళీ శాసనసభకు ఎన్నికలు జరగటం, సంజీవరెడ్డి కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గం నుంచి ఎన్నికై, 1962లో మళ్ళీ ముఖ్యమంత్రి పీఠాన్నలంకరించారు. ఐదేళ్ళ పదవీకాలం ముగియక ముందే కాసు బ్రహ్మానందరెడ్డిని అధిష్టానం ముఖ్యమంత్రిగా ఎంపిక చేయటం, సంజీవరెడ్డి రాజీనామా చేసి ఢిల్లీకి వెళ్ళిపోవటం జరిగాయి. 1964లో కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రిగా నియమితులయ్యారు. 1966లో కేంద్ర విమానయాన, రవాణా శాఖలను చేపట్టారు. 1967లో పార్లమెంటుకు ఎన్నికలు జరిగి హిందూపూర్ నుంచి యం.పి.గా గెలుపొందారు. లోక్‌సభ స్పీకరుగా బాధ్యతలు చేపట్టారు. 1969లో రాష్ట్రపతి పదవికి ఎన్నికలు జరిగాయి. కాంగ్రెసు పార్టీ సంజీవరెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. అప్పటికి కాంగ్రెసు పార్టీకి మంచి సంఖ్యా బలముంది. ఏ నిమిషంలో ఓటింగ్ జరిగినా, కాంగ్రెసు పార్టీ అభ్యర్థి గెలిపించగల మెజారిటీ సభ్యులున్నారు. 1969లో కాంగ్రెసు అధిష్ఠానం నియమించి, నిలబెట్టిన అభ్యర్థి సంజీవరెడ్డి ఓటమి పాలయ్యారు. కొన్నేళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెసు పార్టీలో చీలికకు సంజీవరెడ్డి ఓటమి అంకురార్పణ. ఓటమి పరాభవాన్ని సంజీవరెడ్డి జీర్ణించుకోలేక పోయారు. దగాకోరు రాజకీయాలకు దూరంగా జరగాలనుకున్నారు. రాజకీయ అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. భారత ప్రధానిగా కొనసాగుతున్న ఇందిరాగాంధీ "అంతరాత్మ ప్రబోధం" అనే నినాదం వల్ల కాంగ్రెసు ఓటర్లు సంజీవరెడ్డికి కాకుండా స్వతంత్ర అభ్యర్థి వి.వి. గిరికి ఓట్లు వేయటంతో సంజీవరెడ్డి ఓటమి పాలయ్యారు. నిరంకుశత్వానికి మారుపేరుగా ముద్రపడిన ఇందిరాగాంధీ 1975 జూన్ 25న 'ఎమర్జెన్సీ' ప్రకటించింది. దేశ వ్యాపితంగా ప్రతిపక్ష నేతలందర్నీ అరెస్టు చేయించింది. అలా అరెస్టయిన వారు జైలులో కూడబలుక్కుని జనతా పార్టీని ఏర్పాటు చేశారు. అజ్ఞాతంలో ఉన్న సంజీవరెడ్డిని వెలుగులోకి తెచ్చారు. 1977 జనవరిలో పార్లమెంటుకు ఎన్నికలు నిర్వహించబడ్డాయి. నంద్యాల నుంచి జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి సంజీవరెడ్డి గెలిచారు. ఆంధ్రలో కాంగ్రెసు పార్టీ గెలుపొందినా దేశ వ్యాపితంగా పరాజయం పాలైంది. జనతా పార్టీ కేంద్రంలో పగ్గాలు చేపట్టింది. సంజీవరెడ్డి మళ్ళీ లోక్‌సభ స్పీకరుగా బాధ్యతలు తీసుకున్నారు. రాష్ట్రపతిగా కొనసాగుతున్న ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ మరణించటంతో రాష్ట్రపతి పదవికి ఎన్నికలు అనివార్యమయ్యాయి. అప్పటికి ప్రధానమంత్రిగా కొనసాగుతున్న చరణ్ సింగ్ సంజీవరెడ్డిని రాష్ట్రపతి అభ్యర్థిగా సూచించారు. కాంగ్రెసు పార్టీ అభ్యర్థిని నిలబెట్టే స్థాయిలో లేదు. అయినా, సంజీవరెడ్డి "ఏకగ్రీవంగా ఎన్నుకుంటేనే అంగీకరిస్తాను" అని చిన్న మెలిక పెట్టారు. అందుకంతా సమ్మతించారు. డా:నీలం సంజీవరెడ్డి భారత ఆరవ రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1977 జూలై 25న భారత రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేసి సింహాసనంపై అధిష్టించారు. ఒకసారి పోటీ చేసి చేజారిన రాష్ట్రపతి పదవిని రెండవసారి ఏకగ్రీవంగా అందుకున్న సంజీవరెడ్డి 1996 జూన్ 1న స్వర్గస్తులయ్యారు.

- దాసరి ఆళ్వారస్వామి

# నీటి పారుదల రంగానికి కె.ఎల్.రావు ఎనలేని సేవలు

**మే 18... డాక్టర్ కానూరి లక్ష్మణరావు వర్ధంతి**



నీటిపారుదల రంగంలో అపర భగీరథుడిగా కీర్తించబడే తెలుగు ప్రజలు గర్వించ దగిన డా. కానూరి లక్ష్మణరావు (జూన్ 6, 1902 - మే 18, 1986) భారత దేశం లోనే గాక ప్రపంచ వ్యాప్తంగా నీటిపారుదల రంగంలో విప్లవాత్మకమైన పనులు చేసిన గొప్ప ఇంజనీరు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య తర్వాత గొప్ప వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు.1902 జూలై 14న కృష్ణా జిల్లా కంకిపాడు గ్రామంలో జన్మించిన కె.ఎల్.రావు మద్రాసు విశ్వ విద్యాలయములో ఇంజనీరింగు (బీ.ఈ) డిగ్రీ పూర్తి చేసి, గిండీ ఇంజనీరింగు కళాశాల నుండి పోస్టుగ్రాడ్యుయేషన్ చేసి, మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఇంజనీరింగులో మాస్టరు డిగ్రీ (ఎం.ఎస్.సి ఇన్ ఇంజనీరింగ్) పొందిన తొలి వ్యక్తిగా నిలిచారు. చదువు పూర్తయిన తర్వాత విశాఖ జిల్లా బోర్డు అసిస్టెంట్ ఇంజనీరుగా పని చేశారు. తదనంతరం రంగూన్ కూడా ఉద్యోగం చేశారు. కొంత కాలం తర్వాత రావు గారు గిండీ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశోధ కుడిగా చేరారు. ఇంగ్లండ్ లోని బర్నింగ్ హెూమ్ విశ్వ విద్యాలయం నుండి 1939 లో డాక్టరేట్ డిగ్రీ పొందారు. కొంత కాలం పాటు ఇంగ్లాండ్‌లో ప్రొఫెసర్‌గా పనిచేసిన ఆయన 1946లో భారత దేశం తిరిగి వచ్చి మద్రాసు ప్రభుత్వంలో డిజైన్ ఇంజనీర్ గా చేరారు. 1950 - 54 మధ్యకాలంలో భారత ప్రభుత్వంలో చీఫ్ ఇంజనీర్‌గా పని చేశారు. ప్రభుత్వంలో ఇంజనీర్‌గా పని చేస్తున్న సమయాన, దేశం లోని అనేక నీటిపారుదల ప్రాజెక్టులకు నమూనాలు తయారు చేశారు. నాగార్జునసాగర్, పులిచింతల, శ్రీశైలం, శ్రీరాంసాగర్ వంటి ఎన్నో సుప్రసిద్ధ నీటిపారుదల పథకాలకు రూపకల్పన చేశారు. గంగా, బ్రహ్మపుత్ర తదితర నదుల వరదల నివారణకై అనేక సూచనలు సలహాలు ఇచ్చారు. అందులో భాగంగానే గాంధీ సాగర్ , జవహర్ సాగర్ రాణాప్రతాప్ సాగర్ వంటి నిర్మాణాలు సిద్ధం చేశారు. నాటి ప్రభుత్వం నాగార్జున సాగర్, భాక్రానంగల్ ప్రాజెక్ట్, హిరాకుడ్ ప్రాజెక్ట్ విషయంలో పిలిపించిన విదేశీ ఇంజనీర్లు కూడా రావును సంప్రదించడం ఆయన ప్రతిభకు నిదర్శనం. ఇంజనీరింగ్ విషయాలకు సంబంధించి ఈయన రాసిన "ఇండియాస్ వాటర్ వెల్త్" అనే పుస్తకం నేటి తరాల శాస్త్రవేత్తలకు ప్రామాణిక గ్రంథంగా ఉంది. ఉద్యోగ విరమణ అనంతరం నాటి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి పిలుపు మేరకు 1962, 1967, 1971 లో విజయవాడ నుంచి పార్లమెంటుకు పోటీ చేసి గెలిచారు. నెహ్రూ, శాస్త్రి, ఇందిరా గాంధీ, నేతృత్వంలోని ప్రభుత్వంలో కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగా పని చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే గంగా బ్రహ్మపుత్ర నదిలో వర్షాకాలంలో చేరుతున్న నీటిని నిల్వ ఉంచి భారతదేశంలో క్షామ ప్రాంతాలైన మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నీటి సౌకర్యం కల్పించే "నేషనల్ వాటర్ గ్రిడ్" పథకానికి రూపకల్పన చేశారు. 1963 లో పద్మభూషణ్, రూర్కీ, ఆంధ్రా మరియు జేఎన్‌టీ విశ్వ విద్యాలయాల డాక్టరేట్లు పొందారు, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్, అలాగే ఆల్ ఇండియా ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ సాయిల్ మెకానిక్స్ అండ్ జియోటెక్నికల్ ఇంజనీరింగ్ (ఆసియా) వైస్ ప్రెసిడెంట్‌గా, రంగూన్ (బర్మా, ఇప్పుడు మయన్మార్)లో ప్రొఫెసర్‌గా, యునైటెడ్ కింగ్‌డమ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారు. ఇంజనీరుగా చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా మూడు పర్యాయాలు రాష్ట్రపతి పురస్కారం లభించింది. ఆయన జ్ఞాపకార్థం పులిచింతల ప్రాజెక్టుకు కె.ఎల్.రావు ప్రాజెక్టు అని నామ కరణము చేయ బడింది. ఒక ఇంజనీరు పేరును ప్రాజెక్టుకు పెట్టడం ఆంధ్రప్రదేశ్‌లో ఇదే ప్రథమం. 1986 మే 18న 84 సంవత్సరాల వయసులో మృతి చెందారు.

- రామ కిష్టయ్య సంగన భట్ల

# సాహితీ వనంలో మణిమకుటం సులోచన రాణి

**మే 18న ప్రముఖ రచయిత్రి యుద్ధనపూడి సులోచన రాణి వర్ధంతి**



యద్దనపూడి సులోచనారాణి అంటే రెక్కలు చాచుకున్న కార్లు, ఆరడుగుల 'రాజశేఖర్' లూ, ముక్కుమీద కోపం ఉన్న 'రోజా'లు గుర్తుకొస్తారు. కానీ ఆమె రచనలన్నీ అద్భుతమైన ప్రేమ కథలే. ఆమె రచనలు వట్టి ప్రేమ కథలు కావు. ఆడపిల్లని కొత్తరకంగా, మనం కూడా అలా ఉండగలిగితే బాగుండు అనే రకంగా చూపించినవే. ఆమె ఏరోజూ ఆడపిల్లల్ని బాధితులుగా చూడలేదు. చూపలేదు. సమస్యలను ఎదురెల్లి మరీ ఢీకొన్న మొండిఘటాలుగానే చూపించింది. సులోచనారాణి 1964లో మొదలు పెట్టి డెబ్బైకి పైగా నవలలు రాసారు. సెక్రటరీ, జీవనతరంగాలు, మీనా.విజేత, ఆరాధన, కీర్తి కిరీటాలు, ప్రేమలేఖలు, గిరిజాకల్యాణం, ఆత్మీయులు, బంగారు కలలు లాంటి అనేక రచనలు అభిమానుల ఆదరణకు నోచుకున్నాయి. సులోచనారాణి మీద వచ్చిన విమర్శలు అన్నీ, ఇన్నీ కావు. అయితే తన రచనలకోసం అనునిత్యం ఎదురుచూసే పాఠకులను ఎప్పుడూ నిరాశపరచని గొప్ప రచయిత్రి ఆమె. నవలా రచనలకు ఓ ప్రత్యేక మైన గ్లామర్ తీసుకు వచ్చిన ఆమె ఎంతో మంది మహిళాపాఠకులుగా మారడానికి మార్గదర్శకులయ్యారు. సులోచనారాణి నాయికల్లో రోషం, తెలివి, ఆత్మవిశ్వాసం, ఆత్మ గౌరవం పుష్కలంగా ఉన్నట్టే, ఆమె నాయకుల్లోనూ హుందాతనం, దయ, స్త్రీల పట్ల గౌరవం కనిపిస్తాయి. ఇంకా ఆమె నాయికల్లో జేన్ ఆస్టిన్, మార్గరెట్ మిచెల్ ఛాయలు కనిపిస్తాయి. అలాగే సహజంగానే ఆమె కలానికి 'చదివించే గుణం' ఉంది. తన చుట్టూ ఉన్న సమాజంలోని స్త్రీలను, వారి జీవితాలను పరిశీలిస్తూ, తన అవగాహన మేరకు వారి జీవితాలను చిత్రించడం ఆమె నైజం. అలాగే స్త్రీపురుషుల అనుబంధం ఎలా ఉంటే కుటుంబం, సమాజం సంతోషంగా ఉండగలవో ఆలోచిస్తూ, వాటికి సమాధానాలు అన్వేషించడం తన రచనా ధర్మంగా ఆమె భావించారు. ఆ క్రమంలో కొన్ని పాత్రలు వాస్తవికంగానూ, మరికొన్ని ఆదర్శవంతంగానూ కనిపిస్తాయి. నిజానికి ఆమెలా సంభాషణలు రాయగలవాళ్లు ఎక్కువ మంది సాహిత్యంలో లేరు. వర్ణనల్లో మేటి రచయితలున్నారు గానీ, సంభాషణా రచనలో ఆమె అసమానురాలు. ఆ సంభాషణలతో పాటు కథలో నాటకీయత కూడా పుష్కలంగా ఉంటుంది కనకనే ఆమె నవలలు సినిమాలకు బాగా పనికి వచ్చాయి. ఆ కారణంగానే ఆమె రచనలు సినిమాలుగానూ, టీవీ సీరియల్స్ గానూ వెలుగు చూసాయి. ఎక్కడా కపటం, అతిశయం, నటన, హిపోక్రసీ, ఏ విషయంలోనూ 'అతి' అనేవి కనిపించని వ్యక్తి సులోచన రాణి. అతి హుందాగా, సంయమనంతో, తన జీవితాన్ని తన నవలల్లాగే సంతోషంగా, అందంగా తీర్చిదిద్దుకున్న మహా మనిషి. మనిషి ఆనందమంతా తన మనస్సులోనే ఉంటుందన్న సత్యాన్ని ఆచరించి చూపిన అరుదైన వ్యక్తి సులోచనారాణి. అలాంటి మేటి రచయిత్రి తెలుగు సీమలో పుట్టడం తెలుగు వారికి గర్వ కారణం. ఆలుమగల మధ్య ప్రేమలు, కుటుంబ కథనాలు రాయడంలో తనకు వేరెవరూ సాటిరారని నిరూపించిన సులోచనారాణి 1940లో కృష్ణా జిల్లా మొవ్వ మండలంలోని కాజ గ్రామంలో జన్మించారు. అమెరికా కాలిఫోర్నియాలోని కుపర్టినోలో 2018, మే 18న గుండెపోటుతో మృతిచెందారు.ఆమె మరణం తెలుగు సాహితీ సీమకు ఎప్పటికీ లోటు గానే మిగిలిపోతుంది.

- దాసరి దుర్గా ప్రసాద్

# ఠాగూర్ గ్రంథాలయంకు సీసీ కెమెరాల వితరణ..



**విజయవాడ 17 మే (ఆంధ్రపత్రిక) :** విశ్రాంత ఎస్సై కీర్తిశేషులు పుట్టి వెంకటేశ్వరరావు 14వ వర్ధంతి సందర్భంగా విజయవాడ లోని ఠాగూర్ గ్రంథాలయానికి ఆయన కుమార్తె విశ్రా%శీ%త ప్రధానోపాధ్యాయిని పుట్టి నాగలక్ష్మి తండ్రి పేరుతో నిర్వహిస్తున్న సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నాలుగు సిసి కెమెరాలను శుక్రవారం బహుకరించారు. పెడన లోనే కాక జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఠాగూర్ గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరము లో వివిధ అంశాలపై నిపుణులతో శిక్షణ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రంథాలయ విశిష్టతను గుర్తించి విద్యార్థుల పుస్తకాల రక్షణ కోసము కీ. శే పుట్టి వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థము నాగలక్ష్మి ఠాగూర్ గ్రంథాలయం కు సీసీ కెమెరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరము తన తండ్రి వర్ధంతి సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ అందులో భాగంగా ఈ సంవత్సరం ఠాగూర్ లైబ్రరీకి నాలుగు సీసీ కెమెరాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ జీవి పూర్ణచంద్, గుత్తికొండ సుబ్బారావు, బాలా త్రిపుర సుందరి, పీవీ సత్యనారాయణ, గోళ్ళ నారాయణరావు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టి వెంకటేశ్వరరావు చేస్తున్న సామాజిక సేవా సంస్థ కార్యక్రమాలను కొనియాడారు. ఠాగూర్ గ్రంథాలయంలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను గమనించారు. చిన్నారులను ప్రోత్సహించారు. గ్రంథాలయ సౌకర్యాలకు అవసరమైన వాటిని సమకూర్చడానికి గ్రంథాలయ అభివృద్ధికి ఠాగూర్ గ్రంథాలయ అధికారిణి రమాదేవి కూడా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈసందర్భంగా నాగలక్ష్మి ని పలువురు సాహితీవేత్తలు శాలువాతో సత్కరించారు.



## పెడన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి జయంతి

# మహోత్సవములు !

**పెడన 17 మే (ఆంధ్రపత్రిక) :** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు శ్రీ వాసవి జయంతి మహోత్సవములు శనివారము నుండి సోమవారం వరకు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరగనున్నాయి. శ్రీ వాసవి క్షేత్రం ప్రధానార్చకులు స్వర్ణ సాయిబాబు నేతృత్వంలో శనివారం ఉదయం శ్రీ వాసవి అమ్మవారికి 108 లీటర్ల ఆవుపాలతో అభిషేకం, మహిళలచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని రాత్రి 7 గంటలకు పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాతకు పిండి జ్యోతులతో హారతులు ఇస్తారని ఆదివారం ఉదయం లక్ష కుంకుమార్చన, సాయంత్రం 6 గంటలకు శ్రీ వెంకటేశ్వర గానామృతం రాత్రి 7 గంటలకు సహస్ర దీపార్చన సోమవారం ఉదయం విశిష్ట మల్లెల పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు లలిత పారాయణం, రాత్రి 7 గంటలకు పెడన పట్టణ పురవీధుల్లో శ్రీ వాసవి అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు జరుగును. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు జరిగే ఆర్యవైశ్య అన్న సమారాధన కార్యక్రమంతో శ్రీ వాసవి జయంతి ఉత్సవాలు ముగిస్తాయని ఈ కార్యక్రమాలకు పెడన పట్టణ, మండల పరిసర ప్రాంతా ఆర్యవైశ్యులతో పాటు భక్తులందరూ విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ వాసవి మాత కృపకు పాత్రులు కాగలరని కోరుతూ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా తెలియజేశారు.

# శివకృష్ణకి ఆర్థిక సాయం

**నూజివీడు 17 మే (ఆంధ్రపత్రిక) :** మన జనసేన పార్టీ ముసునూరు మండలం వేల్పుచర్ల గ్రామానికి చెందిన జన సైనికుడు ముత్యాల శివకృష్ణ గారికి బైక్ యాక్సిడెంట్ అయి ఆపరేషన్ జరిగి మంచానికే పరిమితమైనాడు..వేల్పుచర్ల గ్రామం లో తాపీ పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటు ఉంటున్నాడు. పార్టీ అంటే పవన్ కళ్యాణ్ అంటే అమితంగా ఇష్టపడే ముత్యాల శివకృష్ణకి ప్రమాదం జరిగిందని గ్రామ టీడీపీ నేతల విజయ్ బాబు - మన జనసేన పార్టీ వేల్పుచెర్ల గ్రామ నాయకులు ముత్యాల స్వామి తదితరులు మన ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణకి తెలియజేయండి జరిగింది వెంటనే స్పందించిన మరీదు శివరామకృష్ణ ,నూజివీడు టౌన్ నాయకులు ముమ్మలనేని సునీల్ కుమార్, ముత్యాల కామేష్, నాయుడు శ్రీను, ఎస్ కే బాజి మరియు సీదార్ధనగర్ నాయకులు కోటి నాయక్ ,శివ నాయక్ తదితరులు వేల్పుచెర్ల గ్రామానికి వెళ్లి ముత్యాల శివకృష్ణని పరామర్శించి ఆర్థికసాయం చేసి, వారి అమ్మ గారితో అన్నివిధాల పార్టీ అండగా ఉంటుందని..ఎటువంటి సహాయ సహకారాలు అయిన అందిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముసునూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు అబ్బూరి రవి కిరణ్ ముత్యాల.స్వామి మరియు వేల్పుచర్ల గ్రామ జన సైనికులు పాల్గొన్నారు. ఎన్నికల ముందు మాత్రమే హడావుడిగా చేసేది సాయం కాదు - ఎన్నికలతో పని లేకుండా మానవత్వంతో కష్టం ఉన్నప్పుడు స్పందించేద్ది మాత్రమే నిజమైన సాయం

## విజయవాడ డివిజన్ పరిధిలో

# 14 రైళ్లు రద్దు



**విజయవాడ 17 మే (ఆంధ్రపత్రిక) :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నిర్వహణ కోసం 14 రైళ్లు రద్దు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. మే 17 నుంచి జూన్ 4 వరకు వివిధ రోజుల్లో కొన్ని రైళ్లు రద్దు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. రాజమహేంద్రవరం-విశాఖపట్నం, మచిలీపట్నం-విశాఖ, తిరుపతి- కాకినాడ, గుంటూరు- విశాఖపట్నం, గుంటూరు- రాయగడ, విశాఖపట్నం- మహబూబ్‌నగర్, గుంటూరు- విశాఖపట్నం తదితర ప్రాంతాలకు వెళ్లే 14 రైళ్లను రద్దు చేసినట్టు తెలిపారు. రద్దైన రైళ్ల వివరాలను రైల్వేశాఖ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు పేర్కొన్నారు.

## జిల్లాలో 284 మందిపై

# కేసులు నమోదు, 255 మంది అరెస్ట్

జిల్లాలో ఎవరైనా ఘర్షణలకు పాల్పడినా, అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటాం

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



**బాపట్ల మే 16 (ఆంధ్రపత్రిక) :** జిల్లాలో ఎవరైనా ఘర్షణలకు పాల్పడినా, అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నించి నా వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జిల్లాలో పోలింగ్ రోజున, తదనంతరం జరిగిన ఘర్షణల పై మొత్తం 284 మంది పై 36 కేసులు నమోదు చెయ్యడం జరిగింద ని, వారిలో 255 మందిని అరెస్ట్ చేసి 41(ఏ)సీఆర్పీసీ నోటీసు జారీ చెయ్యడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నమైన వివిధ ఘటనల పై 24 మంది పై 13 కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. 24 మందిని అరెస్ట్ చెయ్యడం జరిగిందని, వారిలో 22 మందికి 41(ఏ)సీఆర్పీసీ నోటీసు జారీ చేసి, ఇద్దరిని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన ఘటనలపై మరో 21 కేసులు నమోదు చేసి 42 మందిని అరెస్ట్ చేసి 41(ఏ)సీఆర్పీసీ నోటీసు జారీచేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమస్యాత్మక గ్రామాలలో, ప్రాంతాలలో పోలీస్ పికెట్ లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆ ప్రాంతాలలో పోలీస్ అధికారులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ, అవాంఛనీయ ఘటనలకు, ఘర్షణలకు పాల్పడితే తీసుకునే చట్టపరమైన చర్యలు గురించి, తదనంతర పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. జిల్లాలో పోలింగ్ రోజున, తదనంతరం రోజున ఘర్షణలకు పాల్పడిన వారి పై కేసులు నమోదు చెయ్యడం జరిగిందని, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికి 255 మందిని అరెస్ట్ చెయ్యడం జరిగిందన్నారు. ఘర్షణలకు పాల్పడిన వారికి సంబంధిత పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని సూచించడం జరిగిందన్నారు. ఘర్షణలకు పాల్పడడానికి అవకాశం ఉన్న వారిపై, చెడునడత కలిగిన వ్యక్తుల పై, రౌడీ షీటర్స్ పై నిఘా వుంచామన్నారు. జిల్లాలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన, ఘర్షణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## అను ఇనిస్టిట్యూట్‌లో

# అరుదైన చికిత్స



- బడ్-చియారీ సిండ్రోమ్‌తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడికి విజయవంతంగా శస్త్రచికిత్స
- అత్యంత సంక్లిష్టమైన చికిత్సతో పేషెంట్ ప్రాణాలను కాపాడిన 'అను' ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ భవానీ శంకర్
- అరుదైన చికిత్సల కోసం మెట్రో నగరాలకు తరలివెళ్లాల్సిన అవసరం లేకుండా, అను ఇనిస్టిట్యూట్ లో అత్యాధునిక చికిత్సలు

**విజయవాడ, 17 మే (ఆంధ్రపత్రిక) :** అత్యంత అరుదైన వ్యాధితో ప్రాణాపాయంలో ఉన్న ఓ యువకుడికి అను ఇనిస్టిట్యూట్ వైద్యులు పునర్జీవం ప్రసాదించారు. 21 ఏళ్ల వయసున్న స్టీఫెన్ అనే యువకుడు దీర్ఘకాలికంగా కామెర్లు, పొట్టలో అసాధారణంగా నీరు చేరడం వంటి సమస్యలతో బాధపడుతున్నాడు. పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నప్ప టికీ ప్రయోజనం లేని పరిస్థితుల్లో, ప్రాణాపాయస్థితిలో అను ఇనిస్టిట్యూట్ వైద్యులను సంప్రదించాడు. అవసరమైన పరీక్షల అనంతరం, పేషెంట్ స్టీఫెన్.. బడ్-చియారీ సిం డ్రోమ్ అనే అత్యంత అరుదైన ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. లివర్ నుంచి చెడు రక్తాన్ని తీసుకువెళ్లే రక్తనాళాలన్నీ మూసుకుపోవడంతో ప్రాణాపాయానికి దారి తీసే సమస్యను బడ్-చియారీ సిండ్రోమ్‌గా పిలుస్తారు. సాధారణంగా ఈ సమస్యకు లివర్ ట్రాన్స్ప్లాంటేషన్ చేయాల్సివుంటుంది. అధిక వ్యయం, లివర్ డోనర్ తదితర ఇబ్బందుల కారణంగా.. అప్పటికప్పుడు లివర్ మార్పిడి సాధ్యం కాదు కాబట్టి, ప్రత్యామ్నాయ చికిత్సా విధానాన్ని అవలంభించాల్సివచ్చింది. అను ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరో అండ్ కార్డియాక్ ఇంటర్వెన్షనల్ రేడియాలజీ విభాగానికి చెందిన ప్రముఖ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ భవానీశంకర్ ఆధార్యంలో పేషంటుకు అత్యంత సంక్లిష్టమైన చికిత్సను నిర్వహించారు. లివర్ పూర్తిగా పనిచేయని పరిస్థితుల్లో ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉన్నందున హుటాహుటిన చికిత్స చేశారు. డైరెక్ట్ ఇంట్రాహెపాటిక్ పోర్టోకావల్ షంట్ (డిప్స్) చికిత్సను విజయవంతంగా నిర్వహించి పేషెంట్ ప్రాణాలను నిలబెట్టారు. బైపాస్ తరహాలో నిర్వహించే ఈ చికిత్సలో.. కాలేయానికీ, గుండెకు చెడు రక్తాన్ని తీసుకెళ్లే (ఐవీసీ) రక్తనాళానికి మధ్య స్టెంట్ అమర్చి, లివర్ నుంచి చెడు రక్తం సక్రమంగా గుండెకు ప్రసరించేలా చేస్తారు. ఈ చికిత్స అత్యంత క్లిష్టమైనదది. చికిత్సా సమయంలో అధికంగా రక్తస్రావం జరిగి పేషెంట్ ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. అత్యంత సంక్లిష్టమైన డిప్స్ చికిత్సను, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక సదుపాయాలతో కూడిన అను ఇనిస్టిట్యూట్ లో డాక్టర్ భవానీ శంకర్ నేతృత్వంలోని వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. చికిత్స ఫలితంగా పేషెంట్ స్టీఫెన్ ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడి వేగంగా కోలుకుంటున్నాడు. అత్యంత అరుదైన ఈ చికిత్సకు సంబంధించిన వివరాలను తెలియజేసేందుకు అను ఇనిస్టిట్యూట్ నందు శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ భవానీశంకర్ మాట్లాడుతూ.. అరుదైన చికిత్సల కోసం మెట్రో నగరాలకు తరలివెళ్లాల్సిన అవసరం లేకుండా, అను ఇనిస్టిట్యూట్ లో అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యంత క్లిష్టమైన చికిత్సను నిర్వహించేందుకు సహకరించిన అను ఇనిస్టిట్యూట్ క్యాథ్ ల్యాబ్ బృందానికి డాక్టర్ భవానీశంకర్ ధన్యవాదాలు తెలియజేశారు. అరుదైన చికిత్సను విజయవంతంగా నిర్వహించి, అను గ్రూప్ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసిన డాక్టర్ భవానీశంకర్ బృందాన్ని అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్, ఇతర డైరెక్టర్లు అభినందించారు.

## కాగిత కృష్ణ ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన

# ఉప్పల కలవగుంట గ్రామస్తులు



**బంటుమిల్లి 17 మే (ఆంధ్రపత్రిక) :** పెడన రూరల్ మండలం ఉప్పల కలవ గుంట గ్రామ స్తులు మరియు గుడిసేవ రామారావు కాగిత కృష్ణ ప్రసాద్‌ని కలిసి మండలంలో పూర్తి మెజా ర్టీతో మనం గెలుస్తామని నియోజకవర్గంలో తెలు గుదేశం పార్టీ ఎమ్మెల్యేగా మీరు గెలుస్తారు అని గుడిసే రామారావు మరియు తదితరులు అభినం దనలు తెలియజేయడం జరిగింది.

# కృష్ణా నదిలో గుర్తు తెలియని మృత దేహం లభ్యం...!



**కోడూరు మే 17 (ఆంధ్రపత్రిక) :** కోడూరు మండల శివారు ఉల్లిపాలెం గ్రామ సమీపాన కృష్ణా నదిలో గుర్తు తెలియని పురుషుని మృత దేహం లభ్యం ఐనట్లు కోడూరు ఎస్ ఐ పి శిరీష తెలిపారు. శుక్రవారం రాత్రి ఉల్లిపాలెం పడవల రేవు సమీపంలో మృత దేహం కని పించిందని స్థానికులు అందిన సమాచారం మేరకు మృత దేహాన్ని పరిశీలించి నట్లు ఎస్ ఐ తెలిపారు. మృతునికి 40,45 సంవత్సరాలు వయస్సు ఉంటుందని,గురుతెలియని విధంగా బాడీ కుళ్ళి పోయిందని తెలిపారు. పోస్టుమార్టం చేయించి మృత దేహాన్ని ఖననం చేసినట్లు తెలిపారు.

# సమాజ హితుడు ఈఎల్



**బాపట్ల మే 17 (ఆంధ్రపత్రిక) :** సమాజ హితమే పరమావధిగా జీవించిన నిస్వార్ధ సేవాపరుడు ఈ ఎల్ నారాయణ అని బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పీసి.సాయి బాబు అన్నారు. ఈ ఎల్ నారాయణ 23 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం బాపట్ల టౌన్ హాల్లో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నలుగురి క్షేమం గురించి నిరంతరం తపించిన వ్యక్తి ఈ ఎల్. 'విజ్ఞాన సమితి'ని ప్రారంభించి,సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేశారు. 'విశ్వ భారతి' నెలకొల్పి బాలల బంగారు భవిష్యత్తు కొరకు పాటుపడ్డారు. వినియోగదారుల హక్కులపై పలువురికి అవగాహన కల్పించారు.' ఫిలిం క్లబ్, ద్వారా అందరి మానసిక వికాసానికి దోహదపడ్డారనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో కె.బ్రహ్మయ్య, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుడి కుటుంబానికి అండగా

# ఫ్రెండ్స్ ఆదర్శ యూత్



**బాపట్ల మే 17 (ఆంధ్రపత్రిక) :** కూలి పని చేసుకుంటూ గాయపడి వైద్యశాలలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడు తున్న కార్మికుడి కుటుంబానికి ఫ్రెండ్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు అం డగా నిలిచారు. ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లా డుతూ బాపట్ల పట్టణం పటేల్ నగర్ ప్రాంతంలో నివాసి కార్మికుడు మక్బూల్ భాష వడ్రంగి పని చేసే సమయంలో చెక్కలను మిషన్ తో కొస్తుండగా మిషన్ కాలుకు తెగడంతో గాయం అయిందన్నారు. రోజులుగా ఏటువంటి పనిచేసుకోకుండా ఉండడంతో పాటు మరో నెలరోజుల పాటు విశ్రాంతి తీసుకోవలసిన నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాధితుడు కుటుంబానికి తమ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. బాధితుడు కుటుంబానికి పలువురు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి,కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్,ట్రెజరర్ జోగి సువర్ణ, సభ్యులు యాసం రాజా రమేష్, కందుల శ్రీకాంత్,నరాలశెట్టి నాగరాజు, చామర్తి సుబ్బారావు, కొత్త మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ప్రసారంలో అంతరాయం

**పొన్నూరు మే 16 (ఆంధ్రపత్రిక) :** నేడు విద్యుత్ ప్రసారంలో అంతరాయం ఉంటుందని పొన్నూరు విద్యుత్ శాఖ ఏ డీ ఈ ఎం.శ్రీనివాసరావు ఏ ఈ కే.వెంకయ్య ఓ ప్రకటనలో తెలిపారు. 11 కే.వి.లైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

# యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభం

**నూజివీడు మే 16 (ఆంధ్రపత్రిక) :** ఆర్జియుకేటీ నూజివీడు ప్రాంగణం నందు 4( A) ఈ నెల 16 నుండి 25 వరకు గర్ల్స్ బెటాలియన్ ఎన్ సి సి , విజయవాడ వారి ఆధ్వర్యంలో యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభం అయినది. జిల్లావ్యాప్తంగా ఉన్న ఆరు కళాశాలలు, 14 పాఠశాలల ఎన్ సీ సీ కేడేట్స్ జరుగుతున్న శిక్షణ లో పాల్గొన్నారు.ఏ బి సి సర్టిఫికెట్లలో భాగంగా ఈ శిక్షణలో డ్రిల్, రైఫిల్ డ్రిల్, మ్యాప్ రీడింగ్, ఆప్టికల్ ట్రైనింగ్, వెపన్ ట్రైనింగ్, ఫైరింగ్, స్వీయ రక్షణ, NIAP·,NDRF శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ క్యాంపు నందే గణతంత్ర దినోత్సవ కవాతుకి, సాంస్కృతిక కార్యక్రమాలకు cadets unit level ఎంపిక జరుగుతుందని క్యాంపు కమాండెంట్ కల్నల్ బలేందర్ సింగ్ వివరించినారు. ఈ క్యాంప్ నందు క్యాంపు యాడమ్ ఆఫీసర్ మేజర్ స్వాతి పాండే, సుబేదార్ మేజర్ రాజ్పాల్, క్యాంప్ అడ్జడెంట్ కెప్టెన్ సుబ్బలక్ష్మి , 12 అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్స్,2 గర్ల్ క్రెడిట్ ఇన్స్ట్రక్టర్స్,8 PI Staff, ఆఫీస్ సిబ్బంది,723 NCC cadets పాల్గొన్నారు.


## ఆంధ్రపత్రిక

జిల్లాలకు విలేఖరులు కావలెను

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914

ఉమ్మడిజిల్లాలోని నియోజకవర్గాలకు మరియు మండలాల వారిగా విలేఖర్లు కావలెను.

మచిలీపట్నం, గుడివాడ, మోపిదేవి, విజయవాడ ఈస్ట్, గన్నవరం, నందిగామ, పెనుగంచిప్రోలు, వత్సవాయి, కంచికచర్ల, అవనిగడ్డ, చల్లపల్లి, నాగాయలంక, తిరువూరు, చాట్రాయి,

ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

9849998069, 8639287624

## ప్రజా తీర్పు పట్ల

# వైయస్సార్, కూటమి,ధీమా !



**ఎ. కొండూరు, మే 17 (ఆంధ్రపత్రిక):** బ్యాలెట్ బాక్స్‌లో నిక్షిప్తమైన ప్రజా తీర్పు కోసం జగన్మోహన్ రెడ్డి ఎన్డీఏ కూటమి ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారని ఎవరికి వారే తమదే గెలుపని శ్రేణులను ఉత్సా హపరుస్తున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ శుక్రవారం విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పట్టించుకోకుండా విదేశాలకు విహారయాత్రకు జగన్మోహన్ రెడ్డి వెళ్లటం నాటి రోమన్ చక్రవర్తిని గుర్తు చేస్తుందన్నారు. ఎన్నికల అనంతర హింస పేట్రేగిపోయిందన్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడంతో కేంద్ర ఎన్నికల కమిషన్ హస్తినకు రప్పించుకొని సస్పెన్షన్ల పర్వం విచారణ పర్వం చేపట్టిందని హరినాథ్ అన్నారు. జిల్లా కలెక్టర్లు ఎస్పీలు నిష్పక్ష పాతంగా వ్యవహరించకుండా అధికార పక్షానికి కొమ్ము కాయడం వల్ల రక్తచరిత్రగా మారిందన్నారు. అధిక శాతం 82% ఓట్లు పోలవటం,మహిళలు ఎక్కువ సంఖ్యలో ఓట్లు వేయటంతో అధికార ప్రతిపక్షాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయని హరి నాథ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నారైలు సైతం ఎన్నికల్లో ప్రముఖపాత్ర వహించారన్నారు. ఫ్యాక్షనిస్టు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానా లపై తీవ్రమైన చర్చ జరిగిందని, తెలుగుదేశం జనసేన కూటమి రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని అమరా వతిరాజధాని నిర్లక్ష్యం చేశారని గళం ఎత్తారు. ల్యాండ్ టైటి లింగ్ యాక్ట్ రద్దు చేస్తామ నేవరకు హామీల వర్షం కురిపించిఒకరిని మించి మరొకరు నవరత్నాలు, సూపర్ సిక్స్ పథకాలతో హామీల వర్షం కురిపించారని హరినాథ్ అన్నారు. ఎన్నికల రంగం వ్యాపారం గంగా మారిపోయింది. మద్యం విక్రయాల్లో వచ్చిన డబ్బులు, మైనింగ్ ఇసుక మాఫియా అక్రమంగా సంపాదించిన నల్ల డబ్బుతో ఓటర్లను కొనుగోలు చేసే విధంగా తాయిలాలు ఇరు పార్టీలుఅందించారు. నిజాయితీగా పని చేసే వామపక్ష ప్రజాస్వామ్య శక్తులను గతంలో సుందరయ్య, తరి మెల నాగిరెడ్డి, కొల్లా వెంక య్య, సనకా బుచ్చి కోటయ్య లాంటి ఎందరినో వారి ఆశయాల ను సిద్ధాంతాలను గౌరవిస్తూ ఓటు వేసి గెలిపించే వారని హరినాథ్ గుర్తు చేశారు. నేడు పార్లమెంటరీ ప్రజా స్వామ్యం నేతి బీరలో నెయ్య చందంగా తయారైంది.

అధికార పక్షం ప్రతిపక్షం ఎన్డీయేతో ఒకరు పొత్తు మరొకటి తొత్తుగా మారడంతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేశారన్నారు. అధికారం చేపట్టే ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజ నాలు,దేశ సార్వభౌమాధికారానికి ప్రజా స్వామ్యానికి,లౌకిక వ్యవస్థ కు, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న మతోన్మాద ఫాసిస్టు శక్తుల్ని ఎదిరించాలని డి హరినాథ్ కోరారు.

## శామ్‌కో స్పెషల్ ఆపర్చునిటీస్

# ఫండ్ ప్రారంభం

SAMCO MUTUAL FUND

**విజయవాడ, మే 17 (ఆంధ్రపత్రిక):** ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ అయిన శామ్‌కో అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ కొత్తగా స్పెషల్ ఆపర్చునిటీస్ ఫండ్ (ఎస్ ఓ ఎఫ్)ని ఆవిష్కరిస్తోంది. మార్కెట్లో అవకాశాలను గుర్తించి, అందిపుచ్చుకోవడం, ఉండాల్సిన దానికన్నా తక్కువ విలువ ఉన్న సాధనాలు లేదా అంతగా అందరికీ తెలియని అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా దీర్ఘకాలంలో పెట్టుబడిని పెంచే లక్ష్యంతో ఈ విశిష్టమైన ఫండ్ డిజైన్ చేయబడింది. శామ్‌కో మ్యుచువల్ ఫండ్‌కి చెందిన స్పెషల్ ఆపర్చునిటీస్ ఫండ్ అనేది డిస్రప్షన్ అనే వ్యూహంతో రూపొందించబడింది. ఇందులో 10 విశిష్టమైన ఉప-వ్యూహాలు ఉన్నాయి. వీటిలో డిజిటైజేషన్, ఇన్‌సైడర్ మిర్రర్ ట్రేడింగ్, స్పిన్ ఆఫ్స్ కార్పొరేట్ చర్యలు, రిఫార్మ్స్- (రెగ్యులేటరీ, గవర్నమెంట్), అండర్‌వేల్యూగా ఉన్న హోల్డింగ్ కంపెనీలు, ప్రీమియమైజేషన్, దీర్ఘకాలం లో సుస్థిరంగా ఉండే ట్రెండ్స్, ఇన్నోవేషన్ మరియు టెక్నలాజికల్ డిస్‌రప్షన్ (నవకల్పనలు, సాంకేతిక మార్పులు), ఆర్గనైజ్డ్ షిఫ్ట్ (సంఘటిత మార్పులు), న్యూ ఎమర్జింగ్ సెక్టార్స్ (కొత్త, వర్ధమాన రంగాలు) ఉన్నాయి. భావి వృద్ధి సాధన, ఇన్వెస్టర్లకు మరింత విలువను చేకూర్చే దిశగా కొత్త పెట్టుబడి ఐడియాల ను రూపొందించేందుకు, విప్లవాత్మకమైన మార్పులు మరియు ప్రత్యేక పరిస్థితుల రూపంలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ మోడల్‌లోని 10 ఉప-వ్యూహాలు ఒక పద్ధతి ప్రకారం ముందు కెళ్లేందుకు తోడ్పడతాయి. సరళత్వం అనేది ఈ ఫండ్‌కి సంబంధించిన ప్రధాన ఫీచరు. వివిధ రంగాలు, థీమ్‌లవ్యాప్తంగా వర్ధమాన ట్రెండ్స్‌ను, ఎప్పటికప్పుడు మారిపోయే మార్కెట్ పరిస్థితులతో వచ్చే అవకాశా లను నిరాటంకంగా అందిపుచ్చుకునేందుకు ఇది ఉపకరిస్తుంది. "అధునాతన, విశ్వసనీయమైన ఆర్థిక పరిష్కార మార్గాలు అందించడం ద్వారా ఇన్వెస్టర్లకు సాధికారత కల్పించాలనేది శామ్‌కో మ్యుచువల్ ఫండ్ లక్ష్యం అని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

## ఘనంగా టిడిపి నాయకులు

# సగురుపిల్ల రమేష్ జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ, మే 17 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం నాయకులు సగురుపిల్ల రమేష్ జన్మదిన వేడు కలు ఘనంగా జరిగాయి. శుక్రవారం సాయంత్రం 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో రమేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ యువకుడు, ఉత్సాహవంతుడైన రమేష్ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశం నిలబడే మంచి వ్యక్తిని కొనియాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించి చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కానున్నారని ఆయన చెప్పారు. ఇటీవల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం కోసం విజయవాడ పశ్చిమలో సగురు పిల్ల రమేష్ గట్టి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సగురుపిల్ల రమేష్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి విజయం ఖాయమని, చంద్రబాబు మళ్ళీ సీఎం అవుతారని అన్నారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారికి కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొని రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో అన్నదానం



**మచిలీపట్నం,మే17 (ఆంధ్రపత్రిక) :** మచిలీపట్నంలో శుక్రవారం కురిసిన అకాల వర్షం పురస్కరించుకుని పనులు లేక ఆకలితో ఉన్న కాలేఖాన్ పేట మంచినీళ్ళ కాలువ వార్పులోని ఎస్టీ కాలనీ వాసులకు శుక్రవారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు పెన్నేరు లతా చంద్ర నరసింహారావు కుటుంబ సభ్యులు నిరుపేద కుటుంబాలకు బిర్యానీ తో కూడిన అన్నదానాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ అడ్వకేట్ లంకిశెట్టి బాలాజీ అన్నారు.ప్రతి ఒక్కరూ మన పరిసార ప్రాంతాల్లో ఉన్న పేదవారి యొక్క ఆకలి నీ చూడాలని వారికి మన వంతుగా సహాయ సహకారాలు ఎప్పుడూ అందించే విధంగా ముందుకు వెళ్లాలని అన్నారు.మచిలీపట్నంలోని ఎస్టీ కాలనీలు అభివృద్ధి పరచాలని, ఎక్కడ వేసిన అక్కడ గొంగళి చందాన వారు కలవాలగట్లపై కత్తిరిపాకలతో జీవనం గడుపుతున్నారని బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టిని సారించి ఎస్టీలకు నివాస గృహాలు, చదువు,ఇతర కనీస అవసరాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని బాలాజీ అన్నారు.ఈ కార్యక్రమంలో పెన్నేరు చంద్ర నరసింహారావు,లతా దేవి,పెన్నేరు సింధు 15 వార్డు మాజీ కౌన్సిలర్ లంకి శెట్టి వనజ,సాఫ్ట్వేర్ ఇంజనీర్ లంకిశెట్టి నాగ సాయి శ్రావణి,న్యాయవాదిజొన్నలగడ్డ వెంకట నాగరాజు, మాదిరెడ్డి బాబా తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో విద్యార్థి ప్రతిభ



**ఆగిరిపల్లి, మే 17 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామానికి చెందిన ఆరవ తరగతి విద్యార్థి దేవరపల్లి భరత్ రాయ్ ఇటీవలి బాపట్లలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు ఈనెల21 నుండి 24 వరకు నేపాల్ దేశంలోని పోకరా రాష్ట్రంలో నిర్వహించుచున్న అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొనున్నట్టు విద్యార్థి తండ్రి దేవరపల్లి వేణు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కోచ్ జాస్తి విద్యాధర్, చిట్టినేని శివ రామకరామకృష్ణ, ఈల్లప్రోలు సుబ్బయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొని ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

## బాష్ నుంచి సరికొత్త

# సెమీ ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్లు




**విజయవాడ,మే 17 (ఆంధ్రపత్రిక):** గృహోపకరణాల పరిశ్రమలో అంతర్జాతీయంగా అగ్రగామి సంస్థ బీఎస్హెచ్ హోమ్ అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, భారతీయుల యొక్క దుస్తుల శుభ్రత అవసరాలను తీర్చడానికి అత్యంత ఖచ్చితత్వంతో రూపొందించబడిన, మేడ్ ఇన్ ఇండియా సెమీ ఆటోమేటిక్ వాషింగ్ మెషీన్‌ల యొక్క సరికొత్త శ్రేణిని పరిచయం చేసింది. వినియోగదారు కేంద్రీకృతత, మేక్ ఇన్ ఇండియా యొక్క నైతికత పట్ల అచంచలమైన నిబద్ధతతో, అసమానమైన లాండ్రీ అనుభవాన్ని బాష్ అందజేస్తుంది. అత్యుత్తమ ఫాబ్రిక్ కేర్, సౌకర్యాన్ని లైక్ ఏ బాష్ గా అందిస్తుంది. నాణ్యత, డిజైన్ పరంగా జర్మన్ ప్రమాణాలతో సరిసమానంగా తయారు చేయబడిన ఈ వాషింగ్ మెషీన్లు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశ్వసనీయత, పనితీరును నిర్ధారిస్తాయి.

# నీటి కుంటలో పడి బాలుడు మృతి



**సోమల, మే 17 (ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధి సోమల మండలం పేటూరు పంచాయతీ పోలికిమాకులపల్లి గ్రామానికి చెందిన ముని చేతన్ కుమార్ రెడ్డి(9) అనే బాలుడు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు పోలికిమాకులపల్లి గ్రామానికి చెందిన జయరాం ,మేనక దంపతులు తిరుపతిలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఓటు వేసేందుకు గ్రామానికి వచ్చారు. అనంతరం తమ ఇద్దరు కుమారులను తాత గారి ఇంట వదిలి వెళ్లారు. ఈ క్రమంలో ముని చేతన్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం గ్రామంలోని ఇతర పిల్లలతో కలిసి గ్రామ సమీపంలోని నీటి కుంట వద్దకు బహిర్భూమి కోసం వెళ్లారు. అయితే ప్రమాదవశాత్తు బాలుడు నీటి కుంటలో పడిపోగా మిగిలిన చిన్నారులు గ్రామంలోకి వచ్చి విషయాన్ని తెలిపారు. హుటాహుటిన గ్రామంలోని వారు వెళ్లి నీటి కుంటలో వెతుకగా అప్పటికే మృతి చెంది ఉన్న బాలుడి మృతదేహాన్ని వెలుపలికి తీశారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. బాగా జయరాం మేనక దంపతులకు ఇద్దరు కుమారులు కాగా మృతి చెందిన బాలుడు చిన్న కుమారుడుగా గ్రామస్తులు తెలిపారు.

## నల్లగట్ల స్వామిదాస్ సుధారాణి దంపతుల

# పెళ్లిరోజు శుభాకాంక్షలు



**తిరువూరు, మే 17 (ఆంధ్రపత్రిక):** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించిన పోలిశెట్టిపాడు గ్రామ పిఏసిఎస్ అధ్యక్షులు తుమ్మూరు వెంకటేశ్వర్ రెడ్డి సంధ్యారాణి దంపతులు

## వివాహాలకి ప్రత్యేక శ్రేణి

# ప్లాటినం లవ్ బ్యాండ్‌లు

**విశాఖపట్నం,మే 17 (ఆంధ్రపత్రిక):** వివాహ వేడుకల సీజన్ సందర్భంగా వివిధ రకాలైన ప్లాటినం ఆభరణాలను అందుబాటు లోకి తీసుకువచ్చినట్టు ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పల్లవి శర్మ చెప్పారు. ప్లాటినమ్‌తో ఎంగేజ్ మెంట్ రింగ్‌ల తాజా ట్రెండ్‌లపై ఆమె మాట్లాడుతూ సాధారణ ప్లాటినం లవ్ బాండ్లు తో పాటు వివాహ సందర్భంగా ప్రత్యేక లవ్ బ్యాండ్లను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఎంగేజ్‌మెంట్ రింగ్ ఎంపి కల విషయంలో మీకు ఇష్టమైన సెలబ్రిటీల నుండి ప్రేరణ పొంద వచ్చున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు తమ చిరస్మరణీయమైన "ఐడూ" క్షణాల కోసం ప్లాటినమ్‌తో తీర్చిదిద్దిన ఎంగేజ్‌మెంట్ రింగ్‌లను చాలా కాలంగా ఇష్టపడుతున్నారన్నారు. ప్లాటినం 95 శాతం స్వచ్ఛమైనది, మన్నికైనది మాత్ర మే కాకుండా దాని స్వాభావిక ప్రకాశాన్ని కోల్పోకుండా దీర్ఘకాలం నిలిచి ఉంటుందన్నారు. దీని ఉన్నతమైన బలం వజ్రాలు, రత్నాలకు అనువైన సెట్టింగ్‌గా చేస్తుందనీ, కార్టియర్, హ్యారీ విన్‌స్టన్, టిఫనీ కో ఫ్రెడ్ లైటన్ వంటి ప్రముఖ డిజైనర్లు మరియు ఆభరణాల బ్రాండ్‌లు ప్లాటినమ్‌ను దాని వైవిధ్యత మరియు విలువైన రత్నాలను సురక్షితంగా ప్రదర్శించగల సామర్థ్యం కోసం ఇష్టపడుతున్నాయనీ చెప్పారు. ప్లాటినం లవ్ బ్యాండ్‌లు శాశ్వతమైన ప్రేమ నిబద్ధతను సూచిస్తాయనీ, ఇది ప్రభావవంతమైన వ్యక్తు ల యొక్క అధునాతన అభిరుచులను ప్రతిబింబిస్తుందన్నారు. సెలబ్రిటీలు తరచుగా దాని సహజ మైన తెల్లటి మెరుపు కోసం ప్లాటినమ్‌లో సెట్ చేయబడిన ఎంగేజ్‌మెంట్ రింగ్‌లను ఎంచుకుంటారనీ తెలిపారు.

## ప్రశాంతంగా జరిగిన

# ఏపి ఈఏపిసెట్ ప్రవేశ పరీక్ష

**కాకినాడ,మే 17 (ఆంధ్రపత్రిక):** జెఎన్టియుకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2024 ఆన్లైన్ ప్రవేశ పరీక్ష రెండవ రోజు మే 17వ తేదీ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్ ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపిసెట్ ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు తెలిపారు.అగ్రికల్చర్ ఫార్మశీ విభాగానికి సంబంధించి రెండవ రోజు శుక్రవారం ఉదయం 22,221 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 20,226 మంది పరీక్షకు హాజరయ్యారని, 1995మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.కె. వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 91.02శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే శుక్రవారం మధ్యాహ్నం 22,400 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 20,654 మంది పరీక్షకు హాజర య్యారని, 1746మంది గైర్హాజరు కాగా మొత్తం 92.21శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యా రన్నారు. మొత్తంగా 44,621మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 40,880 మంది పరీక్షకు హాజరయ్యారని, 3741మంది గైర్హాజరు కాగా 91.62శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో అగ్రికల్చర్ ఫార్మశీ విభాగానికి సంబంధించి రెండవ రోజు శుక్రవారం ఉదయం 920మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 829మంది పరీక్షకు హాజరయ్యారని, 91మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.కె. వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 90.11శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే శుక్రవారం మధ్యాహ్నం 927 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 852 మంది పరీక్షకు హాజరయ్యారని, 75మంది గైర్హాజరు కాగా మొత్తం 91.91శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 1847మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1681 మంది పరీక్షకు హాజరయ్యారని, 166మంది గైర్హాజరు కాగా 91.01శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.కె. వెంకటరెడ్డి తెలిపారు.

## చీమలపాడు గ్రామంలో

# రైతు శిక్షణా కార్యక్రమం




**ఎ. కొండూరు, మే 17 (ఆంధ్రపత్రిక):** చీమల పాడు గ్రామ సచివాలయంలో శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం విజయవాడ వ్యవసా య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యమంలో జిల్లా వనరుల కేంద్ర సహాయ వ్యవసాయ సంచాలకులు పి. మోనిషా మాట్లా డుతూ మే మాసంలో రైతులు తమ పొలాల్లో చేయవలసిన పనులను వివరించటం జరిగింది.బాగా మాగిన పశువుల ఎరువు లేదా గొర్రెల మరియు కోళ్ల ఎరువు మొదలైన సేంద్రియ ఎరువులను సేకరించి పొలమంతటా సమానంగా చల్లుకోవాలని, భూసారాన్ని పెంపొందించుకోవడానికి వీలుగా పచ్చిరొట్ట పైరులైన జనుము,జీలుగ మరియు పిల్లి పెసర విత్తనాలను ఈ మాసంలో సేకరించి సిద్ధంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. అంతేకాక నేల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి సేంద్రియ ఎరువులతో పాటు పచ్చిరొట్ట పైరును వేసి పూత దశలో భూమిలో కలియదున్నాలని అట్లాగే వేసవి దుక్కులు చేసుకోవాలి అని, దీనివలన నీటి వినియోగ సామ ర్థ్యం పెరగడమే కాకుండా కలుపు, కోశస్థ దశలోని పురుగులు, భూమిలోని వ్యాధికారక శిలీంధ్రాలు ఎండవేడికి నశిస్తాయనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో వి.హెచ్.ఏ. మర్సకట్ల వెంకటేశ్వరరావు,రైతులు పాల్గొన్నారు.

# అద్భుతమైన టెంపుల్ జ్యువెలరీ కలెక్షన్ "పవిత్రం"ఆవిష్కరణ






**విజయవాడ, మే 17 (ఆంధ్రపత్రిక):** పిఎంజె జ్యువెల్స్ సగర్వంగా తన మరో సరికొత్త కళాఖండాన్ని ఆవిష్కరించింది. భారతీయ దేవాలయాల దివ్య హస్తకళకు చిహ్నంగా "పవిత్రం" పేరుతో ఈ కలెక్షన్‌ను రూపొం దించింది. ఈ ఆవిష్కరణ దక్షిణ భారతీయ ఆర్కిటెక్చరల్ అద్భుతాల వైభవం నుంచి ప్రేరణ పొంది రూపొందించబడింది. ఈ సేకరణలోని ప్రతి భాగం పవిత్రమైన మూలాంశాలతో పాటు ఆధ్యాత్మిక గౌరవం యొక్క సారాంశాన్ని కలిగి ఉంటుంది. నూతనంగా ప్రారంభించబడిన ఈ సేకరణ దేశంలోని అన్ని పిఎంజె స్టోర్‌లలో అందుబాటులో ఉంటుంది.ఈ ప్రారంభోత్సవంలో భాగంగా పిఎంజె జ్యువెల్స్, మర్చండైజింగ్ హెడ్ 'నీరవ్ చల్లా' మాట్లాడుతూ.., "ఎంతో ఎదురుచూస్తున్న మా టెంపుల్ జ్యువెలరీ కలెక్షన్ 'పవిత్రం'ను లాంచ్ చేయడం మాకు ఎనలేని ఆనందాన్ని ఇచ్చింది. ఇవి ధరించేవారికి ఆధ్యాత్మిక అనుబంధాన్ని, అంతర్గత దైవత్వాన్ని అందిస్తుంది. ముఖ్యంగా పవిత్రమైన ఆచారాల వర్ణాలను ప్రతిధ్వనించే శక్తివంతమైన రత్నాలను గుర్తుకు తెస్తుంది. కొత్తగా ప్రారంభించిన సేకరణ మా 18 స్టోర్లలో మా విలువైన వినియోగదారులందరికీ అందుబాటులో ఉంటాయి. దేవతలు దేవతలకు సంబంధించిన దైవిక వైభవం, పవిత్రమైన మూలాంశాలు, వాస్తు శిల్పం తదితరాలను ఇష్టపడే ఔత్సాహికులకు 'పవిత్రం' ఒక వేడుకే..!! మా పిఎంజె జ్యువెల్స్ కస్టమర్లను..దైవత్వం, భారతీయ గొప్ప సాంస్కృతిక వారసత్వంతో అలంకరించుకోవడానికి ఆహ్వానిస్తుందని తెలిపారు. "పవిత్రం" కలెక్షన్.....కోణార్క్ సూర్య దేవాలయం, మల్లికార్జున దేవాలయం, మీనాక్షి అమ్మ దేవాలయం, పద్మనాభ స్వామి దేవాలయం, తిరుపతి వేంకటేశ్వర దేవాలయం వంటి తదితర దేవాలయాల ప్రేరణతో రూపొందించబడిన ఆభరణాల్లో ప్రతి భాగం ఆలయం యొక్క ద్రావిడ నిర్మాణ శైలి, దాని గొప్ప కలయిక, స్వచ్ఛమైన ఆధ్యాత్మికతను ప్రతిబింబిస్తుందన్నారు.

## నాగలదిన్నెలో కూటమి విజయం ఖాయం



**నందవరం, మే 17 (ఆంధ్రపత్రిక):** నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీజయనాగేశ్వరరెడ్డి నాగలదిన్నె గ్రామంలో పర్యటించారు. నాగలదిన్నె టిడిపి నాయకులు,కార్యకర్తలతో బీవీ జయనాగే శ్వర రెడ్డి పార్టీ కార్యాలయంనందు సమీక్ష నిర్వహించారు.బీవీ జయనాగేశ్వరరెడ్డి నాగలదిన్నె గ్రామంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగినందుకు, ప్రచారంలో పాల్గొని ఉమ్మడి పార్టీ గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఆయన టిడిపి నాయకులను పోలింగ్ సరళి పై ఆరా తీశారు. నాగలదిన్నె టిడిపి నాయకులు యన్ ఎ జబ్బార్ మాట్లాడుతు గ్రామంలో 8 వందల మెజార్టీతో ఉమ్మడి పార్టీ గెలుపు ఖాయమని బీవీ జయనాగేశ్వరరెడ్డికి తెలిపారు. నాగలదిన్నె గ్రామ ప్రజలు ఉమ్మడి పార్టీకి పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### యాదమరి జూనియర్ కళాశాలలో

## అడ్మిషన్లు ప్రారంభం



**యాదమరి,మే17(ఆంధ్రపత్రిక):** మండల కేంద్రంలోని యాదమరి హైస్కూల్ ప్లస్ లో ఇంటర్మీడియట్ ప్రవేశానికి అడ్మిషన్లు ప్రారంభంచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గిరి రాజా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యాదమరి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ ను ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ పథకంలో భాగంగా స్కూల్ ప్లస్ గా ఈ విద్యా సంవత్సరం నుండి అప్గ్రేడ్ చేయడం వల్ల ఈ సంవత్సరం పాఠశాల యందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కోసం కో-ఎడ్యుకేషన్ బాల,బాలికల అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి రాజా తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఎంపీసీ,మరియు బైపీసీ కోసం పాఠశాల కార్యాలయంలో ప్రతిరోజు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.

## డెంగ్యూ వ్యాధిపై అప్రమత్తంగా ఉండండి



**సోమల మే 17 ఆంధ్ర పత్రిక:** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో డ్రై డే కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో ప్రజలు డెంగ్యూ జ్వరం రాకుండా ముందు గా నిరోధించడానికి ప్రయత్నం చేయాలన్నారు.ఈ క్రమంలో మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి కారణం ఐన దోమలను నిర్మూలించాలని కోరారు.అందులో బాగంగా డా ప్రదీప్ కుమార్ నంజంపేట పరిసర గ్రామాల్లో పర్యటిస్తూ మురుగు కాలువల ను ,నీటి తొట్టెల నుపరిశీలించారు.. అంతే కాకుండా నీరుఎక్కువగా ఎల్లప్పుడూ నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ పౌడేర్ ను చల్లి లార్వాలు వృద్ధి చెందకుండా నిరోదించాలని సూచించారు. గ్రామంలో కాలువలు లో నీరు నిల్వ లేకుండా సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోవు శీతాకాలం ను దృష్టి లో ఉంచుకొని వ్యాధి ప్రబల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యాధి వచ్చిన తర్వాత తీసుకోనే చర్యలు కంటే వ్యాధి రాకుండా తీసుకునే చర్యలే ముఖ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అమరనాథ్ ఏ.ఎన్ ఎం.లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం



**సోమల, మే 17, ఆంధ్రపత్రిక:** సోమల మండలంలో శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు అనుమతితో ఎంపీపీ ఈశ్వరయ్య అధ్యక్షతన మండల అభివృద్ధి అధికారి నారాయణ ఆధ్వర్యంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ క్రమంలో వారు మాట్లాడుతూ వారి వారి పరిధిలో గల గ్రామాల్లో ప్రజలు కు ఈ వేసవి లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు జెడ్పిటిసి కుసుమ కుమారి ,మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ కుమారి ఏ.ఈ.మహేంద్ర రెడ్డి,ఎ పీఎం ,శివ ఏ పిఓ దినకర్ ,వ్యవసాయ అధికారి సుధాకర్ ఆరోగ్య కేంద్ర వైద్యులు, డా.ప్రదీప్ కుమార్ ,డా.బాలాజీ ,డా.నీలిమ అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు బాంబు పేలి శునకానికి గాయాలు



**చౌడేపల్లి,మే17(ఆంధ్రపత్రిక):** నాటుబాబు పేలి శునకానికి గాయాలైన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకుంది. రైతు కథనం మేరకు.. మండలంలోని పంచాయితీ కేంద్రం దుర్గ సముద్రంకు చెందిన చెంగారెడ్డికి, బుటకపల్లి సమీపంలోని ఆంజనేయ స్వామి గుట్ట వద్ద కొంతమేర పొలం ఉంది, యధా ప్రకారం శుక్రవారం పొలం పనులు చేస్తుండగా తన పెంపుడు శునకం పక్కనే ఉన్న దాదేపల్లి హైదర్, మామిడి తోటలోకి వెళ్ళింది కొంతసేపటికి పెద్ద శబ్దం రావడంతో వెళ్లి చూడగా, అడవి జంతువులకని వేసిన నాటుబంబు పేలి శునకానికి గాయాలయ్యాయి. ఇటీవల కాలంలో పొలాల వద్ద వన్యప్రాణులకు నాటు బాంబులు తీయడం ఈ ప్రాంతంలో అలవాటు అయ్యింది. శునకం కాకుండా ఎవరైనా మనుషులు తోటలోకి వెళ్లి ఉంటే ప్రాణ నష్టం జరిగిండేది. అయినా ఈ ప్రాంతంలో అక్కడక్కడ నాటు బాంబులు అమర్చినట్లు తెలుస్తోంది. దీంతో ఈ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికా రులు చర్యలు తీసుకొని వేటగాళ్లపై నిఘా ఏర్పాటు చేసి నాటు బాంబుల నుంచి రక్షించాలని స్థానిక రైతులు కోరుతున్నారు. గాయపడ్డ పెంపుడు శునకాన్ని మదనపల్లి ఆసుపత్రికి తరలించారు.

### సర్వ భూపాల, సింహ వాహనాలలో

# దర్శనమిచ్చిన చెన్నకేశవ స్వామి

**ధర్మవరం, మే 17 (ఆంధ్రపత్రిక) :** ధర్మవరం పట్టణంలోని బ్రాహ్మ ణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఈనెల 15వ తేదీ నుండి 25వ తేదీ వరకు 11 రోజుల పాటు ఆలయ ఈ.వో వెంకటేశులు, ఉభయ దాతలు, అర్చకులు, రథోత్సవ కమిటీ ద్వారా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల వేడుకల్లో మూడవ రోజు శుక్రవారం ఉదయం అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ ,చక్రధర్ వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారికి తొలిత పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ఉదయం సర్వభూపాల వాహనం, సాయంత్రం సింహవాహనంలో ఆశీనులైన స్వామి వారిని రథోత్సవ కమిటీ, ఉభయ దాతలు, భక్తాదులు రతాన్ని లాగి ప్రారంభించారు. పట్టణంలోని భక్తాదులకు ఆయా వాహనాల ద్వారా దర్శనమిచ్చారు. ఉభయ దాతలుగా రంగన్న అచ్చుప్ప అండ్ సన్స్, జూజారు సత్యప్రభ, జూజారు సురేష్, రాధా, నీలూరి శ్రీనివాసులు, కుంబర్తి శ్రీధర్, మనీషా, కుమారుడు జనదీప్, పుట్లూరు కుల్లాయప్ప అండ్ సన్స్, అడ్డగిరి గోపాల్, అడ్డగిరి విశ్వనాథ్, కీర్తిశేషులు చుక్కలూరు సోలిగాళ్ళ నాగమ్మ ఆంజనేయులు అండ్ సన్స్, కీర్తిశేషులు కమ్మ శేషన్న జ్ఞాపకార్థం వారి కుమారులు వ్యవహరించారు. అనంతరం దాతల పేరిటన ప్రత్యేక పూజలు వనర్చి, తీర్థ ప్రసాదాలతో పాటు దాతలను ఘనంగా రథోత్సవ కమిటీ అధ్యక్షుడు దాశెట్టి సుబ్రహ్మణ్యం అర్చకులు, భక్తాదుల నడుమ సత్కరించారు. అనంతరం రథోత్సవ కమిటీ వారు, అర్చకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే నెలలో ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, భక్తాదులందరికి అన్ని సౌకర్యాలు కూడా కల్పించి వేడుకల్లో వివిధ వాహనాల్లో స్వామి వారిని ఊరేగించడం జరిగిందన్నారు. ఈ ఊరేగింపులో అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాళ్ల పుల్లయ్య బృందం వారు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు అందర్నీ ముగ్ధుల్ని చేశాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతో పాటు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కన్నుల పండుగల విజయ గణపతి కళ్యాణోత్సవం



**చౌడేపల్లి,మే17(ఆంధ్రపత్రిక):** చౌడేపల్లి మండలం ఆమినిగుంట పంచాయతీ సింగిరిగుంటలో శుక్రవారం విజయ గణపతి కళ్యాణోత్సవం కన్నుల పండుగల జరిగింది. ఆలయంలో గ్రామస్తుల సమక్షం నందు వేద పండితులచే ఉదయాన్నే సిద్ధి బుద్ధి సమేత విజయ గణపతి లకు విశేష అభిషేకము అలంకరణ గావించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో ఉత్సవమూర్తులను అలంకరించారు. వేద పారాయణం, మంత్రోచ్ఛరణలతో, సిద్ధి బుద్ధి విజయ గణపతి వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని వివిధ పూలతో దేదీప్యమానంగా అలంకరించారు. అంతేకాకుండా మెరుముట్ల గొలుపే విద్యుదీకరణ చేశారు. వివాహ అనంతరం పుష్ప పల్లకి సేవ భక్తులను అలరించింది. ఉత్సవ విగ్రహాలను పల్లకిలో పెట్టి ఊరంతా ఊరేగించారు. పనుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారితో గ్రామం కళకళలాడింది, సింగిరిగుంటలో విజయ గణపతి ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొని, ఉండడంతో పండుగ వాతావరణాన్ని తలపించింది. అధిక సంఖ్యలో వచ్చిన భక్తాగ్రేషులకు గ్రామస్తులు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

## వైష్ణవి దేవి ఆలయంలో విశేష పూజలు



**చౌడేపల్లి,మే17(ఆంధ్రపత్రిక):** మండలంలోని పంచాయతీ కేంద్రమైన పుదిపట్లలో గల స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయాన్నే అమ్మవారికి ప్రధాన అర్చకు రాలు శ్రావణి ఆధ్వర్యంలో విశేష అభిషేకము, అలంకరణ గావించారు. ఈ ప్రాంతం నుంచి కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్మాణం దాత వినోద్ కుమార్ రెడ్డి, భక్తులకు అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు.

### సచివాలయ సిబ్బంది

## సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు



**కలిగిరి, మే 17(ఆంధ్రపత్రిక):** గ్రామ సచివాలయ అధికారులు సమయపాలన పాటించాలని అలా పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారిణి ఎం...సుస్మిత పేర్కొన్నారు. శుక్రవారం కలిగిరి బిట్ వన్, బిట్ టు సచివాలయాలను తనిఖీ చేశారు అనంతరం ఆమె సచివాలయ అధికారులతో మాట్లాడుతూ సచివాలయాల్లో పనిచేసే ప్రతి అధికారి సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, అలాగే రాబోయే వర్షాకాలమును దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు శానిటేషన్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించి అంటు వ్యాధు లు ప్రబలకుండా చూడాలని ఆమె తెలిపారు ఆమె వెంట కలిగిరి ఈవోపీఆర్డి వెలుగోటి మధు, పంచాయతీ కార్యదర్శికె. చెంచుకృష్ణయ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కనకదాసుప్రతిభా పురస్కారాలు

**హిందూపురం, మే 17 (ఆంధ్ర పత్రిక):** శ్రీ సత్య సాయి జిల్లా కురువ, కురుబ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం (2023-24) ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, నీట్, జేఈఈ నందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీ కనకదాస ఉద్యోగుల సంక్షేమ సంఘం హిందూపురం వారిచే శ్రీ కనకదాస ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నట్లు సంఘం గౌరవాధ్యక్షులు కే గోపాల్, ఎంఈఓ అధ్యక్షులు పూజారి రెడ్డప్ప, ప్రధాన కార్యదర్శి కే జనార్ధన్, కోశాధికారి బి శేఖర్లు సంయుక్తంగా ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.అర్హత ఆసక్తి కలిగిన వారు మే 20వ తేదీలోగా దరఖాస్తులను క్రింది చిరునామాకు పంపాలని తెలిపారు. చిరునామా శ్రీ శ్రీనివాస బుక్ స్టాల్ వక్కల బజార్ నందు సంప్రదించాలన్నారు. ఇంటర్మీడియట్ 800 మార్కులు ఆపైన సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులు, పదవ తరగతిలో 450 మార్కులు ఆపై సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 500 మార్కులు ఆపై సాధించిన ప్రైవేటు పాఠశాల విద్యార్థులు అర్హులన్నారు. దరఖాస్తుతో పాటు ఆన్లైన్ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణపత్రం జిరాక్స్ కాపీలను మీ ఫోన్ నెంబర్తో సహా తప్పక జతపరచాలన్నారు. దరఖాస్తులు వాట్సాప్ ద్వారా కూడా పంపవచ్చని సురేష్ 8919729330, మరిన్ని వివరాలకు 944 1 2 5 2569, 9493460495, 8074438929 నంబర్లను సంప్రదించాలని కోరారు.

### మండల ప్రజలు

## చట్టవ్యతిరేకమైన పనులు చేయరాదు



**సోమల,మే 17 (ఆంధ్రపత్రిక):** సోమల మండలంలో ఎన్నికలు ముగిసిన అనంతరం శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా చర్యలు చేపడితే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎలాంటి గొడవలు ఘర్షణలు లేకుండా ప్రశాంత వాతావరణము మండలంలో కొనసాగేలా చూడాలని ఎస్సై వెంకట నరసింహులు ప్రజలను కోరారు. శుక్రవారం పంచాయతీ కేంద్రాలైన కందూరు, ఆవుల పల్లి గ్రామాలలోజిల్లా అధికారులు ఆదేశాల మేరకు ఆయన తన సిబ్బందితో పర్యటించి ప్రజలతో మాట్లా డారు. జూన్ 4వ తేదీ ఎన్నికల ఫలితాలు విడుదల అయ్యేంతవరకు మండలంలో 144వ సెక్షన్ మరి యు 30వ యాక్టివ్ కచ్చితంగా అమలులో ఉందని నిబంధనలను అతిక్రమించి ఎవరైనా ఘర్షణలు పడడం ర్యాలీలు నిర్వహించడం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రావణుడిపై ఊరేగిన శివపార్వతులు



**చౌడేపల్లి, మే17(ఆంధ్రపత్రిక):** స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాలలో భాగంగా, శుక్రవారం శివపార్వతులు రావణుడి వాహనంపై ఊరేగారు. బ్రహ్మోత్స వాలనే పురస్కరించుకొని ఆలయ ప్రధానార్చకుడు రాజశేఖర్ దీక్షితులు, ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి విశేష అభిషేకము, అలంకరణ, గావించారు. అనంతరం రాత్రి ఉత్సవ విగ్రహాలను రావణు డిపై ఉంచి, పట్టణంలో ఊరేగించారు. సజ్జన కులస్తులు రావణుడి వాహనానికి ఉభయ దారులుగా వ్యవహరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని ఆలయంలో వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

### శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి

## వార్షిక వసంతోత్సవాలు

**తిరుమల, మే17(ఆంధ్రపత్రిక):** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక వసంతోత్సవాలు ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు ఘనంగా జరుగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 8.30 గంటలకు ఉత్సవర్లు ఆలయం నుండి వసంత మండపానికి వేంచేపు చేస్తారు. తొలి రెండు రోజులు శ్రీవారు ఉభయనాంచారులతో కలిసి వసంతోత్సవంలో పాల్గొంటారు. చివరి రోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి, సీతాలక్ష్మణ హనుమాన్ సమేత శ్రీరామచంద్రమూర్తి, రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామివార్ల ఉత్సవమూర్తులను వసంత మండపానికి వేంచేపుగా తీసుకొచ్చి వేదపండితులు శాస్త్రోక్తంగా ఆస్థానం నిర్వహిస్తారు. వసంత రుతువులో లభించే పుష్పాలు, ఫలాలను సమర్పించి స్వామివారి దివ్యానుగ్రహం పొందడమే ఈ వసంతోత్సవం అంతరార్థం. కాగా, రెండో రోజు 28వ తేదీ సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. ప్రతిరోజూ మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు ఊంజలసేవ, రాత్రి 7 నుండి 8 గంటల వరకు వీధి ఉత్సవం నిర్వహిస్తారు. గృహస్తులు (ఇద్దరు) ఒక రోజుకు రూ.516 చెల్లించి ఈ వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు** : వసంతోత్సవాల సందర్భంగా ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు కల్యాణోత్సవం, 28న స్వర్ణపుష్పార్చన, 29న అష్టోత్తర శతకలశాభిషేకం ఆర్జితసేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

### షహీద్ టిప్పు సుల్తాన్

## ఉత్తమ విద్యా ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తులు

**హిందూపురం, మే 17 (ఆంధ్ర పత్రిక):** శ్రీ సత్య సాయి జిల్లా ముస్లిం సామాజిక వర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం (2023-24) ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షా ఫలితాలు,నీట్, జేఈఈ నందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్, ముస్లిం నగారా ఆధ్వర్యంలో షహీద్ టిప్పు సుల్తాన్ ఉత్తమ విద్యా ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నట్లు ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్, ముస్లిం నగారా వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లూరు మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్ ఖాన్ తెలియజేశారు.అర్హత వుండి ఆసక్తి కలిగిన వారు మే 25వ తేదీలోగా దరఖాస్తులను అర్హతలు ఇంటర్మీడియట్ 850 మార్కులు ఆపైన సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులు పదవ తరగతిలో మార్కులు ఆపై సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 500 మార్కులు ఆపై సాధించిన ప్రైవేటు పాఠశాల విద్యార్థులు అర్హులన్నారు.దరఖాస్తుతో పాటు ఆన్లైన్ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను మీ ఫోన్ నెంబర్ తో సహా తప్పక జతపరచాలన్నారు. దరఖాస్తులు ఉబేదుల్లా హుసేన్ ముస్లిం మైనారిటీ డెవలప్ మెంట్ సంస్థ అధ్యక్షులు 8555926984 వాట్సాప్ ద్వారా కూడా పంపవచ్చని, మరిన్ని వివరాలకు 8555926984 ఉబెదుల్లా హుసేన్ వారికి సంప్రదించాలని కోరారు.

### టిడిపి నాయకుడుపై దాడి చేసిన

## వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలి



**గూడూరు,మే 17 (ఆంధ్రపత్రిక):** చిల్లకూరు మండలంలోని చింతవరం గ్రామంలో జాలారి గోపాల్ పై దాడి చేయించిన వైసీపీ నాయకుల పై కఠిన చర్యలు తీసుకోవాలని దీనిపై ఎలక్షన్ కమిషన్ కి ఫిర్యాదు చేస్తామని గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ చిల్లకూరు మండలం చింతవరం గ్రామంలో టిడిపి పార్టీకి మద్దతు ఇచ్చారని జాలారి గోపాల్ ను విచక్షణారహితంగా దాడి చేశారని అతను ప్రాణాపాయ పరిస్థితుల్లో చికిత్స పొందుతున్నాడని తెలిపారు .ఈ దాడికి కారణమైన వైసీపీ నాయకులపై సాధారణ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని వారిపై 307 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తిరుపతి టిడిపి పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు నరసింహులు యాదవ్ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే గూడూరు నియోజకవర్గంలో ఎన్నికలు అయిన అనంతరం వైసిపి నాయకులు ఇలా దాడులు చేయడం అమానుషమని వెంటనే దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ కూడా ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటేశ్వర రెడ్డి, బిల్లు చెంచు రామయ్య ,పులిమి శ్రీనివాసులు ,రహీం ,ఉమాశంకర్, రవీందర్ రెడ్డి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విజయాన్ని ఆపలేరు

(మొదటిపేజీ తరువాయి)

అఖిలేష్ యాదవ్ ఒక కొత్త ఆంటీ (మమతా బెనర్జీ) గొడుగు కింద చేరారు. ఆ కొత్త ఆంటీ పశ్చిమ బెంగాల్‌లో ఉంది. మీకు బయట నుంచి మద్దతు ఇస్తామని ఆ కొత్త ఆంటీ ఇండియా కూటమికి చెబుతోందని మోదీ వ్యాఖ్యానించారు. దేశాన్ని మెరుగుపరచేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఒకవైపు, దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఇండియా కూటమి ఒకవైపు ఉందని, ఎన్నికలు నడుస్తున్న కొద్దీ ఇండియా కూటమి నేతలు ఒక్కొక్కరే కూటమి నుంచి జారిపోరుతున్నారని చెప్పారు. కేంద్రంలో రాబోయే కొత్త ప్రభుత్వంలో పేదలు, యువకులు, మహిళలు, రైతుల కోసం ఎన్నో పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకోనున్నామని మోదీ చెప్పారు. జాతీయ ప్రయోజనాలకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే అంకితమైందని చెప్పారు. ఇండియా కూటమి నేతలు ప్రధానులవుతామంటూ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తాను 'హ్యాట్రిక్' కొట్టేందుకు, సమాజంలోని అన్నివర్గాల కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 500 ఏళ్ల తర్వాత రామాలయం కల సాకారమైందంటే దానికి ప్రజల ఓటు బలమే అందుకు కారణమని అన్నారు. రామమందిరంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తోసి రాజనేందుకు, మందిరంపై బుల్‌డోజర్ నడిపేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్టు తమకు తెలిసిందని, న్యాయబద్ధంగా బుల్డోజర్ నడిపించడం ఎలాగో యోగి ఆదిత్యనాథ్ నుంచి కాంగ్రెస్ వాళ్లు తెలుసుకోవాలని సూచించారు. ఇండియా బ్లాక్‌కు ప్రజలు ఓటు వేసి అధికారం ఇస్తే, ఎస్సీ, ఎస్టీ, ఆదివాదీ, ఓబీసీల రిజర్వేషన్లను లాక్కొని తమ ఓటర్లకు ఇవ్వడం ద్వారా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందని హెచ్చరించారు. ప్రధానమంత్రి యూపీలోని ఫతేపూర్, హమీర్‌పూర్‌లోనూ శనివారం నాడు బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు.

# రాష్ట్రంలో దాడులు దారుణం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. దాడులను కంట్రోల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని విమర్శించారు. చివరికి ప్రశాంతమైన విశాఖలో కూడా వైసీపీ మూకలు దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ఇచ్చిన డబ్బులను నిరాకరించి టీడీపీకి ఓటు వేశారనే కారణంతో నలుగురిపై వైసీపీ మూకలు దాడులు చేశారని మహిళలపై కూడా పాశవికంగా దాడికి పాల్పడ్డారని చంద్రబాబు అన్నారు. ఈ దాడుల విషయంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడంవల్లనే శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. పల్నాడులో ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని వైసీపీ రౌడీ మూకల ఇళ్లల్లో బాంబులు, మారణాయుధాలు పెట్టుకుని దాడులకు తెగబడుతున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పోలీసులు పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి గూండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మాచర్లలో మారణ హోమానికి కారణమైన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేస్తే తప్ప దాడులు ఆగే పరిస్థితి లేదని అన్నారు. విజయవాడ భవానీపురంలో పోలింగ్ రోజు జరిగిన దాడి కేసులో నిందితుడు పోలీస్ స్టేషన్ నుంచి పారిపోవడం పోలీసుల ఉదాసీన వైఖరికి నిదర్శనమని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల హింసలో నిందితులపై కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన పోలీస్ అధికారులను బదిలీ చేయడమే కాకుండా.. వారిపై కూడా కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

# మళ్లీ వైసిపిదే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

సీట్ల కంటే ఈ సారి ఎక్కువే గెలుస్తామని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అంతేకాదు కుప్పంలోనే వైకాపా విజయం సాధిస్తోందని అన్నారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఓటింగ్ సరళిని చూసి ప్రభుత్వ వ్యతిరేక ఓటు అనుకోవద్దన్నారు. చంద్రబాబుకు ఆయన మీద ఆయనకే నమ్మకం లేదు. చంద్రబాబు పూర్తిగా నెగిటివ్ క్యాంపెన్ చేశారు. జగన్ ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లింది. కుప్పంలోనూ వైఎస్సార్‌సీపీ గెలవబోతోంది. కుట్రపూరితంగా కేంద్రం సహాయంతో కొందరు అధికారులను తప్పించారు. ల్యాండ్ టైట్లింగ్‌పై చంద్రబాబు అర్థంలేని ఆరోపణలు చేశారు. చంద్రబాబు హామీలపై ప్రజలకు నమ్మకం లేదని సజ్జల పేర్కొన్నారు. పోలీసులు పెద్దారెడ్డి ఇంట్లోని సీసీటీవీలు ధ్వంసం చేయడం అన్యాయం. పెద్దారెడ్డి ఇంట్లో పోలీసులు సీసీ కెమెరాలు ధ్వంసం చేయడమేంటి?. దాడిపై ఈసీకి ఫిర్యాదు చేస్తున్నాం అని సజ్జల చెప్పారు. కౌంటింగ్‌లో అక్రమాలు జరుగుతాయని అనుకోవడం లేదు.. కౌంటింగ్‌లో అక్రమాలు జరిగితే ఎదుర్కొంటాం. ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతున్నాం. ఇప్పటికేనీ ఈసీ తప్పు సరిదిద్దుకుంటే మంచిదని సజ్జల హితవు పలికారు. మళ్లీ అధికారంలోకి వస్తున్నాం. సాంప్రదాయ ఓటు బ్యాంక్ మావైపు ఉంది. మాకు కాన్ఫిడెన్స్ ఉంది, ఓవర్ కాన్ఫిడెన్స్ లేదు. ప్రజలు ఓటింగ్ లో పాల్గొన్న తీరు చూస్తుంటే మళ్ళీ విజయం సాధిస్తాం.

# తిరుమలలో భక్తుల రద్దీ

(మొదటిపేజీ తరువాయి)

పడుతున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి ఉద్యానవనంలోని షెడ్లు భక్తులతో నిండి పోయి.. ఔటర్ రింగురోడ్డులో 3 కిలోమీటర్ల మేర భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. క్యూలైన్‌లలో వేచి ఉన్న భక్తులకు తితిదే సిబ్బంది తాగునీరు, అల్పాహారం అందిస్తున్నారు. తిరుమలలో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో శ్రీవారి ఆలయ ప్రాంగణం తడిసిముద్దయింది. స్వామివారి దర్శనం అనంతరం లడ్డూ విక్రయ కేంద్రాలు, గదులకు వెళ్లేందుకు భక్తులు ఇబ్బంది పడ్డారు. తితిదే ఏర్పాటు చేసిన షెడ్ల వద్ద భక్తులు తలదాచుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు వర్షం కురవడంతో తిరుమల కొండల్లో చల్లని వాతావరణం ఏర్పడింది.

# పోలింగ్ అనంతర ఘటనలపై తక్షణ చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

కనకమేడల రవీంద్రకుమార్ కోరారు. ఒకవైపు ఈసీ రాష్ట్ర ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా... మరోవైపు అధికార పార్టీ కార్యకర్తలకు, నాయ కులకు కొందరు స్థానిక పోలీసులు ఇంకా సహకారం అందిస్తున్నారని చెప్పారు. తాడిపత్రితో తనకు సంబంధం లేకపోయినా... రాజంపేట డీఎస్పీ చైతన్య చేస్తున్న అక్రమ దాడులపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పందించి వెంటనే తగిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలింగ్ రోజు నుంచి అనేక ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నా... కేవలం మూడు నాలుగు ప్రాంతాల్లోనే అల్లర్లు జరుగుతున్నాయని పోలీసులు చెబుతున్నారని మండిపడ్డారు. ఉత్తరాంధ్రలో కూడా తెలుగుదేశానికి ఓటు వేశారని వైసీపీ రౌడీ మూకలు దాడులు చేస్తున్నారు... వారిపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదు చేసి... నిందితులను అరెస్టు చేయాలని కోరారు. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేయడంతో సరిపెట్టకుండా ఇరువురిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఇచ్చిన చాలా ఫిర్యాదులపై ఈసీ సమయానుకూలంగా స్పందించి ఉంటే... కొంత వరకు వైసీపీ దౌర్జన్యాన్ని నివారించగలిగే వారని తెలిపారు. రాష్ట్రంలో పోలింగ్ ప్రశాంతంగా జరపడంలో అధికార యంత్రాంగం విఫలం అవ్వడానికి కారణమన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ విషయంలో పలు అంశాల్లో సీఎస్ ద్వారా జోక్యం చేసుకోవడమేనని చెప్పారు. పల్నాడు జిల్లాలో మారణాయుధాలతో అధికార వైఎస్సార్సీపీ నేతలు, గూండాలు నడిరోడ్డుపై పరేడ్ చేసినా, దాడులు చేస్తారనే సమాచారం ఇచ్చినా.... పోలీసు యంత్రాంగం, ఉన్నతాధికారులు స్పందించపోవడం అంటే.... ప్రభుత్వమే హింసను ప్రోత్సహించినట్లుగా కనిపిస్తోందన్నారు. రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు... పల్నాడులో మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు... కేంద్ర బలగాల సంఖ్య పెంచాలని కోరారు. పల్నాడు, తిరుపతి, తాడిపత్రి తరహా... హింసాత్మక ఘటనలు, తెలుగుదేశం కార్యకర్తలు, సానుభూతి పరులపై దాడులు విస్తరించకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఏపీ ప్రభుత్వాన్ని కనకమేడల రవీంద్ర కమార్ కోరారు.

# రెండోరోజూ లాభాల్లో మార్కెట్లు

(మొదటిపేజీ తరువాయి)

పాయింట్ల వద్ద స్థిరపడింది. అయితే ప్రపంచం, దేశంలో సానుకూల సంకేతాలు మార్కెట్‌కు పాజిటివ్ ట్రెండ్‌ను తీసుకొచ్చినట్లు వర్గాలు తెలిపాయి. మరోవైపు అమెరికా స్టాక్‌లు బాగా పుంజుకోవడంతో ఈ వారంతంలో బుల్ స్టాక్ బెట్టింగ్‌లలో ప్రభావం కనిపించింది. ఈ ధోరణుల నేపథ్యంలో ఇండియాలో బ్యాంకింగ్, ఐటి షేర్లలో మంచి ప్రభావం కనిపించింది. ఈ క్రమంలో ఈ వారం చివరి ట్రేడింగ్ సెషన్‌లో ఆటో, మెటల్, కన్జ్యూమర్ డ్యూరబుల్స్‌లో గరిష్ట బలం నమోదైంది. ఈ క్రమంలో ఎం అండ్ ఎం, అల్ట్రాటెక్ సిమెంట్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బీపీసీఎల్‌లు నిఫ్టీ టాప్ గెయినర్లుగా ఉండగా, , టాటా కన్‌స్టలెన్సీ సర్వీసెస్, ఎస్‌బీఐ లైఫ్, హెచ్‌సీఎల్, బ్రిటానియా నిఫ్టీ టాప్ లూజర్‌లుగా నిలిచాయి. ప్రధానంగా మిడ్, స్మాల్ క్యాప్ సెగ్మెంట్లలో బలమైన కొనుగోళ్లు జరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు వరుసగా 1.18 శాతం, 1.39 శాతం చొప్పున పెరిగాయి. దీంతో శుక్రవారం(మే 17న) సెషన్‌లో మిడ్‌క్యాప్ ఇండె క్స్ 42,873.60 వద్ద సరికొత్త స్థాయిని తాకింది.

# కోర్టుకు హాజరైన అవినాష్

(మొదటిపేజీ తరువాయి)

జగన్, అవినాష్ రెడ్డిలపై ప్రత్యక్ష విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో కీలకంగా మారింది. తాజాగా ఎంపీ అవినాష్ రెడ్డి ఈ కేసు విషయంలో సీబీఐ కోర్టు ఎదుట హాజరయ్యారు. బెయిల్ పై ఉన్న నిందితులు భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిలతో కలిసి నాంపల్లి సీబీఐ కోర్టు ఎదుట హాజరయ్యారు అవినాష్ రెడ్డి. చంచల్ గూడా జైలులో ఉన్న నలుగురు నిందితులు ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జడ్జి ఎదుట హాజరు పరిచారు. ఈ క్రమంలో తదుపరి విచారణను జూన్ 11కు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది సీబీఐ కోర్టు. గతంలో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ కొట్టివేయాలంటూ అప్రూవర్ దస్తగిరి వేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే.

# అమేథీ నుంచే రాజకీయ ఓనమాలు

(మొదటిపేజీ తరువాయి)

పాటు అఖిలేష్ కూడా ప్రచారానికి హాజరయ్యారు. ఐదో విడత పోలింగ్‌లో భాగంగా మే 20న అమేథీలో పోలింగ్ జరుగనుంది. రాహుల్ తన ప్రసంగంలో 42 ఏళ్ల క్రితం తన తండ్రి రాజీవ్ గాంధీతో కలిసి అమేథీకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాల గురించి తాను ఏది నేర్చుకున్నా అది ఇక్కడి (అమేథీ) నుంచే నేర్చుకున్నానని, ప్రజలే తనకు నేర్పారని చెప్పారు. తాను తొలిసారి అమేథికి వచ్చిన సమయంలో అప్పుడు రోడ్లు కానీ, అభివృద్ధి కానీ లేదన్నారు. తన తండ్రికి, అమేథీ ప్రజలకు మధ్య ఉన్న ప్రేమానుబంధానికి తానే సాక్షినని చెప్పారు. తాను కూడా ఇదే తరహా రాజకీయాలను పాటిస్తున్నానని తెలిపారు. తాను రాయబరేలి నుంచి పోటీ చేస్తున్నప్పటికీ అమేథీతో మొదట్నించీ తనకున్న అనుబంధం చెక్కుచెదరదని, ఎప్పటికీ అమేథీ ప్రజల వెన్నంటి ఉంటానని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికలు చాలా కీలకమని రాహుల్ తెలిపారు. ఒక రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని తిరగరాస్తామని, రాజ్యాంగాన్ని బుట్టదాఖలా చేస్తామని తొలిసారి చాలా స్పష్టంగా చెబుతున్నారని పరోక్షంగా బీజేపీని ఉద్దేశించి విమర్శించారు. రాజ్యాంగాన్ని చెరిపేద్దామా? రాజ్యాంగాన్ని తుడిచిపెట్టే శక్తి ఈ ప్రపంచంలో ఎవరికైనా ఉందా? అని ప్రజలను ఉద్దేశించి రాహుల్ ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ప్రజలే పరిరక్షించుకోవాలని, రాజ్యాంగమే ప్రజా వాణి, ప్రజా భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఈ దేశంలో పేద ప్రజలకు ఏది చేసినా, రైతు లకు సహాయపడినా, హరిత విప్లవం తెచ్చినా రాజ్యాంగంతోనే సాధించామని చెప్పారు. రాజ్యాం



గానికి చరమగీతం పాడాలని నరేంద్ర మోదీ కోరుకుంటు న్నారని, రాజ్యాంగం కనుమరుగైతే ఇక ప్రభుత్వ రంగమనేదే ఉండదని, ఉద్యోగాలు ఉండవని, ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకుందని, రిజర్వేషన్లకు స్వస్తి పలుకుతారని, ప్రజల హక్కులు ఒక్కొక్కటి ఊడలాక్కుంటారని రాహుల్ హెచ్చరించారు. కేవలం ఎంపిక చేసిన 22-25 మంది కుబేరుల కోసం రైతులు, కార్మికులు, యువత, తల్లులు, సోదరీమణుల హక్కులను హరిస్తారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 140 సీట్లు సాధించడం కూడా కష్టమేనని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. నాలుగు విడతల ఎన్నికలు పూర్తయ్యే సరికే బీజేపీ ఓటమిదశకు చేరుకుందన్నారు. వారి రథం మునకలేస్తోందని, 400 సీట్లు తమ లక్ష్యమని నినాదాలిచ్చినా ప్రజలు 140 సీట్లకే పరిమితం చేయ నున్నారని చెప్పారు. రాజ్యాంగాన్ని, ప్రజల హక్కులను మార్చా లనుకుంటున్న వారిని ప్రజలే మార్చాలనుకుంటున్నారని అన్నారు. అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థిగా గాంధీ కుటుంబం విధేయుడుగా పేరున్న కిషోరి లాల్ శర్మ పోటీ చేస్తుండగా, బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, బీఎస్‌పీ అభ్యర్థిగా నాన్హె సింగ్ చౌహాన్ పోటీ పడుతున్నారు. తనను గతంలో ఆదరించినట్లుగానే తన తనయుడు రాహుల్‌ను కూడా రాయబరేలి ప్రజలు ఆదరించాలని, అతను మీ వెన్నంటి ఉంటాడని రాయబరేలి ప్రజలకు ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీకీలక అభ్యర్థన చేశారు. నియోజకవర్గం ప్రజలు తనను ఆదరించినట్టే తన కుమారుడు రాహుల్ గాంధీని కూడా అక్కున చేర్చుకోవాలని కోరారు. ప్రజల ఆశలను రాహుల్ ఏమాత్రం వమ్ము చేయరని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి సోనియాగాంధీ రాయబరేలిలో శుక్రవారంనాడు ప్రసంగించారు. సోనియాగాంధీతో పాటు ఆయన కుమారుడు, రాయబరేలి కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంకగాంధీ కూడా ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు.

# కవితపై రాజకీయదురుద్దేశ్యంతో కేసులు

- ఆమె ధైర్యంగా ఉన్నారన్న ప్రవీణ్ కుమార్
- ఉదయం తీహార్ జైలులో కవితతో భేటీ

**న్యూఢిల్లీ, మే 17 :** లిక్కర్ స్కామ్‌లో అరెస్టై జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్ నేతలు ములాఖత్ అయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ పది గంటలకు తీహార్ జైలుకు వెళ్లి ఆమెతో మాట్లాడారు. జైలులో కవితతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్...' కవిత చాలా ధైర్యంగా ఉన్నారు. నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటాననే నమ్మకంతో ఉన్నారు. రాజకీయ దురుద్దేశంతో పెట్టిన కేసులని లాయర్‌కి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ అరెస్టు చేసిరంటేనే ఎంత దారుణంగా ఉన్నారో అర్థం అవుతుంది. రాత్రికి రాత్రి జడ్జిని మార్చారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి ఆ ప్రభుత్వాలు పాలసీలు రూపొందిస్తారు, అందులో ఉన్నవాళ్ళందరిని దోషులుగా చేరుస్తామంటే ఎలా?. రైతు చట్టాలు సహా అనేక పాలసీలు మోడీ తీసుకొచ్చారు. అవి ఎవరి ప్రయోజనాలకోసం తీసుకొచ్చారని అన్నారు. కవిత దగ్గర నుంచి ఒక్క రూపాయి డబ్బు దొరక్కుండా పీఎంఎల్ఏ ఎలా వర్తిస్తుందని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. లంచం డిమాండ్ చేసినట్లు ఆధారాలు లేవని... అవినీతి నిరోధక చట్టం ప్రకారం సీబీఐ ఎలా అరెస్ట్ చేస్తారని నిలదీశారు. వాళ్ళ పేర్లు, వీళ్లా పేర్లు చెప్పండి అంటూ కవితపై అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లుగా కవిత చెప్పారు. ఈడీ దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బీజేపీ లో చేరినవారిపై ఒకలా, చేరనివారిపై మరోలా సెలెక్టివ్ గా ఈడీ వ్యవహరిస్తోంది. విపక్షాల గొంతు నొక్కేందుకు సీబీఐ, ఈడీ ని బీజేపీ వాడుకుంటుంది. బాల్క సుమన్ మాట్లాడుతూ... 'కవిత మానసికంగా బలంగా ఉన్నారు. విపక్ష నాయకులను అణిచి వేయలనే అన్యాయంగా కవితను ఈకేసులో ఇరికించారు. న్యాయస్థానలపై నమ్మకం ఉంది, న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో ఉన్నారు. బీజేపీకి ఎవరు ఎదురు ఉండకూడదనే ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేసింది. ఢిల్లీ లిక్కర్ కేసు కేసే కాదు, అదొక పాలసీ... దాన్ని బూచిగా చూపించి తెలంగాణలో బిఆరెస్, ఢిల్లీలో ఆప్ పార్టీని దెబ్బతీసే కుట్ర. లిక్కర్ పాలసీతో ఢిల్లీ ప్రభుత్వానికి లాభమే జరిగింది. బీజేపీ వంటకాన్ని వండి....సీబీఐ, ఈడీని ఆప్, బిఆరెస్ మీదకి వదిలింది. ఇలాంటి కేసులతో మమ్మల్ని భయభ్రాంతులకు గురి అవుతామనే భ్రమలో బీజేపీ నేతలు ఉన్నారు, కానీ భయపడే ప్రసక్తే లేదు. దేశంలో పాసిస్ట్ పాలన నడుస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘోరంగా దెబ్బతిన్నది. బీజేపీ 220 సీట్లు దాటదు. వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ప్రతిపక్షాల నేతలను జైల్లో పెట్టి ప్రజాతీర్పును వారికి అనుకూలంగా మార్చుకునే ఎత్తుగడలకు ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పనున్నారు.

# భారీగా తగ్గిన పెట్రోల్ ధరలు

(మొదటిపేజీ తరువాయి)

పెట్రోల్ ధర రూ.273 గా ఉంది. డీజిల్ లీటరుకు రూ.274 గా ఉంది. గత 15 రోజులుగా అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గుముఖం పడుతున్నాయని పాకిస్థాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. అందుకే పెట్రోల్, డీజిల్ తగ్గించినట్లు తెలిపింది. గత 15 రోజుల్లో అంతర్జాతీయ మార్కెట్లో పెట్రోల్ రేటు బ్యారెల్‌కు రూ. 8.7, డీజిల్ రేటు రూ. 4.3 తగ్గింది. దీంతో పాకిస్థాతాన్‌లో ధరలు తగ్గాయి. గత 15 రోజుల్లో పెట్రోల్‌పై దిగుమతి ప్రీమియం బ్యారెల్‌కు ఏడు శాతంపైగా పెరిగి 10.30 డాలర్లకు చేరుకుంది. నేడు రూ.7,700 పెరిగిన గోల్డ్, లక్షకు చేరువలో వెండి పాకిస్థాన్ ప్రభుత్వం ఇప్పటికే పెట్రోల్, హెచ్ఎస్‌డిపై లీటరుకు రూ.60 పెట్రోలియం డెవలప్‌మెంట్ లెవీ (పిడిఎల్) వసూలు చేస్తోంది. మార్చి 31తో ముగిసిన మొదటి తొమ్మిది నెలల్లో ఇక్కడ రూ.720 బిలియన్లు డిపాజిట్ అయ్యాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి నిబంధనల ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెట్రోలియం లెవీగా రూ. 869 బిలియన్లను వసూలు చేయాలని పాక్ ప్రభుత్వం బడ్జెట్ లక్ష్యంగా పెట్టుకుంది.

# క్షేత్రస్థాయి పర్యటనలకు సీఈవో మీనా

(మొదటిపేజీ తరువాయి)

సంఘానికి పంపింది. ఆ నివేదిక ఆధారంగా ఈసీ ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించనుంది. కాసేపట్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఏడీజీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు కానుంది. కాగా హింసాత్మక ఘటనలపై ఇప్పటికే ప్రాథమిక స్థాయిలో విచారణ మొదలుపెట్టినట్లు సమాచారం. రేపటిలోగా పల్నాడు, తాడిపత్రి, తిరుపతిలో చోటుచేసుకున్న ప్రతి ఘటనపైనా సిట్ ఈసీకి నివేదిక ఇవ్వనుంది. సిట్ నివేదిక ఆధారంగా కేంద్ర ఎన్నికల సంఘం తదుపరి చర్యలు తీసుకోనుంది.హింసాత్మక ఘటనలకు కారణమైన కొందరు కీలక నేతల అరెస్టులు జరిగే అవకాశం ఉంది. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న అలాగే కొందరు అభ్యర్థులతో అంటకాగిన పోలీసు అధికారులపైనా తీవ్ర చర్యలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఘటనలు చోటుచేసుకున్న నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను గృహ నిర్బంధం చేశారు. ఆయా అభ్యర్థుల ఇళ్ల వద్ద సాయుధ పోలీస్ పికెట్లు ఏర్పాటుచేశారు. ప్రస్తుతమున్న బలగాలకు అదనంగా 25 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలు మోహరించనున్నారు. ఇప్పటికే 20 కంపెనీల పారామిలిటరీ బలగాలు ఏపీకి చేరుకున్నాయి. హింసాత్మక ఘటనల నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఉన్న భద్రతను రెండంచెల నుంచి మూడంచెలకు పెంచారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కూడా మూడంచెల భద్రత ఏర్పాటు చేయనున్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, కౌంటింగ్ ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం సీఈవో క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లనున్నారు. తాజాగా విశాఖలో జరిగిన ఘటననూ సిట్ పరిధిలోకి తెచ్చే అంశంపైనా అధికారులు ఆలోచన చేస్తున్నారు. తాడిపత్రి ఘటనలో డీఎస్పీ చైతన్య తన హద్దులు దాటి వ్యవహరించారని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా సిట్ దర్యాప్తు చేయాలని ఆదేశించే అవకాశం ఉంది. ప్రతి ఘటనపైనా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు. రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఈసీ ఆదేశించింది. వివిధ ఘటనల్లో పోలీసు అధికారుల వైఫల్యం కనిపించడంతో ఇప్పటికే ఈసీ పలువురు అధికారులపై వేటు వేసింది.

# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

నుంచి తమ విధులను నిర్వ హిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో శనివారం రాష్ట్ర కేబినేట్ సమావేశం జరుగనుంది. ఇందు లో ప్రధానంగా రైతుల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్నవి, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్‌లో చర్చించనున్నారు. . ఉద్యోగులు, ఆస్తులు, అప్పుల విభజనపై నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్.. ఇప్పటికే అధికారులను ఆదేశించారు.

# మానవత్వం మరచిన తనయులు

(మొదటిపేజీ తరువాయి)

మధ్య ఒకప్పుడు ప్రేమానురాగాలు ఉండేవి. రాను రాను డబ్బుపై వ్యామోహం పెరిగి బంధుత్వాలు తగ్గుకుంటూ వస్తున్నాయి. ఆస్తి పాస్తులు ఉంటే చాలు తల్లిదండ్రులు కూడా అవసరం లేదని రుజువు చేస్తున్న ఘటనలు చూస్తున్నాం. తల్లిదండ్రులు తమ బిడ్డలను ఎంతో ప్రేమానురాగాలతో పెంచి పెద్ద చేస్తారు. కానీ చివరికి అలాంటి తల్లిదండ్రులని పట్టించుకోని దీన స్థితి నెలకొంది. బంగారం, డబ్బుల కోసం చివరకు చనిపోయిన తల్లి అంత్యక్రియలు నిర్వహించకుండా రెండు రోజులు రోజులు ఆపిన ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని కందులవారి గూడెం గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కందులవారిగూడేనికి చెందిన వేము వెంకటరెడ్డి, లక్ష్మమ్మ (80) దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. గతంలోనే లక్ష్మమ్మ భర్త వెంకటరెడ్డి, చిన్న కుమారుడు కూడా చనిపోయారు . దీంతో నేరేడుచర్లలో ఉంటున్న చిన్న కుమార్తె వద్ద గత ఐదేళ్లుగా లక్ష్మమ్మ ఉంటుంది. లక్ష్మమ్మ ఇటీవల కాలు జారి కింద పడింది. దాంతో ఆమెను మిర్యాలగూడలోని ఓ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు . ఆమె పరిస్థితి విషమించడంతో ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు సూచించారు. దీంతో లక్ష్మమ్మను ఆక్సిజన్ సపోర్ట్‌తో చిన్నకుమార్తె తన ఇంటికి తీసుకెళ్లింది. బుధవారం రాత్రి 9 గంటలకు ఇంటి ముందు ఉన్న వెంచర్ వద్ద అంబులెన్స్ వచ్చి ఆగింది. ఈలోగా లక్ష్మమ్మ కుమారుడు అక్కడికి చేరుకుని.. పెద్దమనుషులతో పంచాయితీ పెట్టించారు. లక్ష్మమ్మను కందులవారిగూడెం తీసుకెళ్తానని చెప్పడంతో.. మిగతా కూతుళ్లు ఆస్తి పంపకాలు తేలే వరకు అంబులెన్స్ కదిలేది లేదని పట్టుపట్టారు. చివరకు రాత్రి 11 గంటల సమయంలో లక్ష్మమ్మ కన్ను మూశారు. మృతదేహాన్ని కందులవారిగూడెం తరలించినా కొడుకు కూతుళ్ల పంచాయితీ మాత్రం ఆగలేదు. లక్ష్మమ్మ గతంలో రూ.21 లక్షల వరకు పలువురికి అప్పులిచ్చారు. ఆమె ఒంటిపై 20 తులాల బంగారు ఆభర ణాలున్నాయి. అయితే లక్ష్మమ్మ వైద్య ఖర్చులు భరించిన చిన్నకూతురికి రూ.21 లక్షల్లోంచి రూ.6 లక్షలు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. మిగి లిన రూ.15 లక్షలకు సంబంధించిన పేపర్లను కుమారుడికి అప్పజెప్పారు. 20 తులాల బంగారు ఆభరణాలను ముగ్గురు కూతుళ్లు పంచుకున్నారు. అంతా అయిపోయిందిలే అనుకుంటున్నా సమయంలోనే కుమారుడు కొత్త పేచీ పెట్టాడు. తాను అంత్యక్రియల ఖర్చు భరించలేనని, తనకు డబ్బులిస్తేనే తల కొరివి పెడతానన్నాడు. శుక్రవారం ఉదయం పెద్ద మనుషులు అంత్యక్రియల ఖర్చుకు రెండు లక్షలు ఇప్పియడంతో ఆ పంచాయితీ కొలిక్కి వచ్చింది.

# నేటి నుంచి ఏపీలో మరిన్ని వర్షాలు



(మొదటిపేజీ తరువాయి)

వరకూ ద్రోణి విస్తరించి ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీని ప్రభావంతో రాబోవు నాలుగు రోజులపాటు రాష్ట్రంలో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. హైదరాబాద్ తోపాటు తెలంగాణలోని జిల్లాల్లో నేటి రాత్రి భారీ వర్షాలు రాష్ట్రంలో రేపు(శనివారం) అల్లూరి సీతారామ రాజు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. అలాగే పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు మరియు బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. హైదరాబాద్ తోపాటు తెలంగాణలోని జిల్లాల్లో నేటి రాత్రి భారీ వర్షాలు ముచ్చటగా మూడు కిలోమీటర్లు క్యూ, కొండ మీద వద్దంటే వాన అలాగే ఎల్లుండి (ఆదివారం) అల్లూరి సీతారామ రాజు, అనం తపురం, సత్య సాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు , తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడు గులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు కురుస్తాయని, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, ప్రకాశం, నెల్లూరు కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపారు.

# వివేకా హత్య కేసు..

(మొదటిపేజీ తరువాయి)

కేసు అంశాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించ కూడదంటూ కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు శుక్రవారం స్టే విధించింది. అలాగే వైయస్ షర్మిలతో పాటు ఇతరులపై దాఖలైన కోర్టు ధిక్కరణ కేసులపైనా కూడా సుప్రీంకోర్టు స్టే విధించింది. ఎన్నికల ప్రచారంలో వైయస్ వివేకా హత్య కేసు ప్రస్తావించవద్దంటూ కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు భావ ప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధంగా ఉన్నాయని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. దీంతో ఈ అంశంలో వైయస్ షర్మిల, సునీత నర్రెడ్డిలకు ఊరట లభించినట్లు అయింది. అయితే ఇప్పటికే ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు పెద్దగా లాభించే అవకాశం లేదు. కడప లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల బరిలో దిగారు. ఆ క్రమంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తన చిన్నాన్న వైయస్ వివేకా హత్య అంశాన్ని పదే పదే ప్రస్తావించారు. ఈ హత్య కేసులో అసలు సిసలు సూత్రధారులంటూ కడప ప్రస్తుత ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ భాస్కరరెడ్డిలను ఆమె వివిధ సందర్భాల్లో గుర్తు చేస్తున్నారు.అయితే ఈ హత్య కేసులో ప్రమేయమున్న వైయస్ అవినాష్ రెడ్డికి మరోసారి కడప ఎంపీ టికెట్.. ఆ పార్టీ అధినేత వైయస్ జగన్ కేటాయించారంటూ వైయస్ షర్మిలతోపాటు వైయస్ వివేకా కుమార్తె సునీత నర్రెడ్డి నేరుగా ప్రజల్లోకి వెళ్లి ఆరోపణలు సంధిస్తున్నారు. దీంతో ఎన్నికల ప్రచారంలో వైయస్ వివేకా హత్య కేసు అంశాన్ని వైయస్ షర్మిల, సునీత ప్రస్తావించ కుండా ఆదేశాలు ఇవ్వాలంటూ.. కడప జిల్లాలోని వైసీపీ నాయకులు స్థానిక జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో వైయస్ వివేకా హత్య కేసు అంశాన్ని ప్రస్తావించవద్దంటూ 'వారిని' కోర్టు ఆదేశించింది. దీనిపై వైయస్ షర్మిల, సునీత నర్రెడ్డిలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో వైయస్ వివేకా హత్య కేసు అంశంలో కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు తాజాగా స్టే విధించింది.




## ఏపీలో 'ఈ-ఆఫీస్' అప్డేడేషన్ ప్రక్రియను వాయిదా

**అమరావతి,మే 17 (ఆంధ్రపత్రిక):**ఏపీలో 'ఈ-ఆఫీస్' అప్డేడేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ, వార్డు సచివాలయాలకు 'ఈ-ఆఫీస్'ను విస్తరించడం, ప్రస్తుతం వాడుకలో ఉన్న వెర్షన్నన్ను అప్గ్రేడ్ చేసే పేరుతో వైకాపా ప్రభుత్వం పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతోందని తెదేపా అధినేత చంద్రబాబు.. గవర్నర్, ఏపీ సీఈవోకు ఫిర్యాదు చేశారు. దీంతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా 'ఈ-ఆఫీస్' అప్ గ్రేడేషన్పై ఎన్ఐసీ ప్రతినిధులను పిలిపించి ఆరా తీశారు. అనంతరం అప్డేషన్ ప్రక్రియను నిలిపి వేయాలని ఎన్ఎస్ఐసీని ఎంకే మీనా ఆదేశించారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీ పద్మావతీ పరిణయోత్సవాలు



**తిరుమల,మే 17 (ఆంధ్రపత్రిక):**తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో వివిధ సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలతో భూలోక వైకుంఠాన్ని తలపించే రీతిలో అలంకరించిన మండపంలో శుక్రవారం శ్రీపద్మావతి పరిణయోత్సవాలు శోభాయమానంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల19వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి.

**మొదటిరోజు వైశిష్ట్యం :**
శ్రీ పద్మావతి పరిణయోత్సవాల్లో మొదటిరోజు అంటే వైశాఖశుద్ధ నవమిరోజైన శుక్రవారం నాడు శ్రీమలయప్ప స్వామివారు గజవాహనాన్ని అధిరోహించగా ఉభయనాంచారులు పల్లకిపై పరిణయోత్సవ మండపానికి సాయంత్రం 5.30 గంటలకు వేంచేపు చేశారు. శోభాయమానంగా తీర్చిదిద్దిన పెండ్లి మండపంలో నిత్య నూతన వధూవరులైన శ్రీస్వామివారికి, అమ్మవార్లకు ఎదుర్కోలు, పూలదండలు మార్చు కోవటం, పూల బంతులాట, నూతన వస్త్ర సమర్పణ కోలాహ లంగా జరిగాయి. ఆ తరువాత శ్రీస్వామివారికి కొలువు (ఆస్థా నం) జరిగింది. పిదప ఆర్జిత భక్తులకు వస్త్ర బహుమానం, ప్రసాద వితరణ జరిగింది. ఆ తరువాత శ్రీదేవి భూదేవి సహితుడైన స్వామి బంగారు తిరుచ్చిపై అశేష భక్తజనం మధ్య ఊరేగుతూ ఆలయ ప్రవేశం చేయడంతో తొలిరోజు వివాహ వేడుక ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఇఓ ఏవి ధర్మా రెడ్డి, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఇఓ లోకనాథం, స్వేత సంచాలకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, డిప్యూటీ ఈఓ గుణ భూషణ రెడ్డి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**పౌరాణిక ప్రాశస్త్యం :**
పురాణాల ప్రకారం సుమారు ఐదు వేల ఏళ్ల కిందట, అంటే కలియుగం తొలినాళ్లలో సాక్షాత్తు వైకుంఠం నుండి శ్రీ మహావిష్ణువు శ్రీ వేంకటేశ్వరునిగా భూలోకానికి తరలివచ్చారు. ఆ సమయంలో నారాయణవనాన్ని పరిపాలి స్తున్న ఆకాశరాజు తన కుమార్తె అయిన శ్రీ పద్మావతిని శ్రీవేంక టేశ్వరునికిచ్చి వివాహం చేశారు. ఆకాశరాజు వైశాఖశుద్ధ దశమి శుక్రవారం పూర్వ ఫల్గుణి నక్షత్రంలో నారాయణ వనంలో కన్యాదానం చేసినట్లుగా శ్రీ వేంకటాచల మహాత్మ్యం గ్రంథం తెలుపుతోంది. ఆనాటి పద్మావతీ శ్రీనివాసుల కల్యాణో త్సవ ముహూర్తానికి గుర్తుగా ప్రతి వైశాఖ శుద్ధ దశమినాటికి ముందు ఒక రోజు, తరువాత ఒక రోజు కలిపి మొత్తం మూడు రోజుల పాటు పద్మావతీ పరిణయోత్సవాన్ని టిటిడి నిర్వహి స్తోంది. 1992వ సంవత్సరం నుంచి ఈ ఉత్సవం జరుగుతోంది. ఆనాటి నారాయణ వనానికి ప్రతీకగా తిరుమల నారాయణగిరి ఉద్యాన వనంలో శ్రీ పద్మావతీ పరిణయ వేడుకలు జరగడం విశేషం.

## అధికారాన్ని అడ్డంపెట్టుకుని అక్రమాలకు పాల్పడ్డారు

- జోగి రమేష్ వలస పక్షి,
- ఎన్నికల ఫలితాలు తరువాత అడ్రస్ ఉండడు
- టీడీపీ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి, పెనమలూరు అభ్యర్థి బోడె ప్రసాద్



**విజయవాడ,మే 17 (ఆంధ్రపత్రిక):** విజయవాడ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారూ టీడీపీ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి, పెనమలూరు అభ్యర్థి బోడె ప్రసాద్. ఈ సమావేశం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలో నివాసం ఉంటే అతని కుటుంబ సభ్యులకు పెనమలూరులో ఓటు హక్కు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. రెవిన్యూ అధికారులతో పాటు ఉయ్యూరు సీఐ, కంకిపాడు, పెనమలూరు స్టేషన్లో ఎస్ఐలను కూడా పెడన నుంచి ఇక్కడకు బదిలీ చేయించుకుని ఎన్నికల్లో అనేక అక్రమాలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. వైసీపీ నాయకులు ఎన్ని విధాలుగా మభ్యపెట్టాలని చూసిన టీడీపీ నాయకులు నిలబడ్డారు. నాకు సీట్ కేటాయిస్తే ఆయన బాణాసంచాలు, మిఠాయిలు పంచారు. జోగి రమేష్ మతి స్థిమతం భ్రమించిందన్నారు. మైలవరం, పెడన, పటమట నుంచి రౌడీ షీటర్లను దింపి హడావిడి చేశారు. బట్ట అనిల్, కొత్తపల్లి రాజేష్, నరగాని అశ్విన్ అనే రౌడీ షీటర్ల పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలను భయబ్రాంతులకు గురి చేశారు. పెనమలూరు స్టేషన్లో సీఐ, సిబ్బంది అందరూ విఫలమయ్యారు. పోరంకి టీడీపీకి కంచుకోట, పోరంకిలో కావాలనే గంట పాటు పోలింగ్ నిలిపివేసి ప్రజలను భయాందోళనకు గురి చేశారు. 200 మీటర్ల దూరంలో ఉండాల్సిన వ్యక్తులను పోలింగ్ కేంద్రం గేట్ ముందు నిలబడ్డారు. దీన్ని పోలీసులు దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించుకోలేదు. మా మీద 3 కేసులు పెట్టారు. జోగి రమేష్ నేరుగా అల్లర్లుకు పాల్పడితే అతనిపై ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు. జోగి రమేష్ వలస పక్షి, ఎన్నికల ఫలితాలు తరువాత అడ్రస్ ఉండడు. జోగి రమేష్ని చూసుకుని టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వ్యక్తులకు వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. జోగి రమేష్ పోరంకిని స్వాధీనం పరుచుకున్న అని వీర్రావిగుతున్నారు. ఇది ఏమైనా రాజుల రాజ్యమా.. ప్రజాస్వామ్యంలో స్వాధీనం చేసుకోవడం ఏంటని ప్రశ్నిం చారు. నేను ఏనాడూ జోగి రమేష్ మీద నోరు జారలేదు. జోగి రమే ష్కు ఎక్సపైరీ డేట్ దగ్గర పడింది. జూన్ 4 తర్వాత గేమ్ మొదల వుతుంది. మా కార్యకర్తలను అదుపులో ఉంచుకున్నాం కాబట్టే జోగి రమేష్ పోరంకి దాటి వెళ్లారు. పెనమలూరు సీఐ పూర్తిగా విఫలం అయ్యారు. ఇతనిపై ఫిర్యాదు చేస్తాం.. 20 ఏళ్ళ చరిత్రలో పెనమలూరు నియోజకవర్గంలో ఏనాడూ ఘర్షణలు జరగలేదు. ఓటమి నుంచి తప్పించుకోలేరు. కానూరులో ఉండే కమ్మ కార్పొరేషన్ చైర్మన్ దేవభక్తుని చక్రవర్తి టీడీపీ కార్యకర్తలకు వాట్సాప్ కాల్ చేసి బెదిరిస్తున్నారు. కులాల పేరుతో నియోజ కవర్గంలో అల్లర్లు చేసే ప్రయత్నం చేశారు. జోగి రమేష్ బంధువులు కూడా టీడీపీకే ఓటు వేశారు. కానూరు కెనడి స్కూల్లో పడవల కృష్ణ మూర్తి అనే వ్యక్తి ఓటు వేసేందుకు క్యూ లైన్లో నిలబడిన మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. పోలింగ్ ముగిసిన తర్వాత ఎస్పీ వచ్చి అంత ప్రశాంతంగా ఉందని ప్రకటించారు. కూటమి 100 శాతం అధికారం చేపడుతుంది. ఈ విలేకరుల సమావే శంలో కృష్ణా జిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి, కంకిపాడు మండల పార్టీ అధ్యక్షులు సూదిమల్ల రవీంద్ర, కానూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అంగిరేకుల మురళి, రామకృష్ణ, చలసాని రాము పాల్గొన్నారు.

## అధికారులంతా వైకాపాకు కొమ్ముకాశారు

### - మాజీమంత్రి ఆనం సంచలన వ్యాఖ్యలు



**నెల్లూరు, మే 17 (ఆంధ్రపత్రిక):**తాజా ఎన్నికల్లో అధికారులెవరూ తమకు సహకరించలేదని నెల్లూరు జిల్లా ఆత్మకూరు తెదేపా అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. వారంతా వైకాపాకే కొమ్ముకాశారని ఆరోపించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సరైన బందోబస్తు ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యాత్మక మండలం మర్రిపాడులో ఒకటి నుంచి పది పోలింగ్ కేంద్రాల్లో నాటుబాంబుల సంస్కృతి ఉందని.. అలాంటి చోట్ల మహిళా కానిస్టేబుళ్లను నియమించారన్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే తప్ప భద్రత గురించి పట్టించుకునే నాథుడే లేదని దుయ్యబట్టారు.



విజయవాడ నగర పోలీస్ కమీషనర్ పిహెచ్డి రామకృష్ణ, ఐ.పి.ఎస్ కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేయగా ఆలయ ఈవో కెఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనానంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేసినారు.



స్వల్ప హార్ట్ స్ట్రోక్‌కి గురైయి హార్ట్‌కి స్టంట్స్ వేసి శస్త్ర చికిత్స అనంతరం రమేష్ హాస్పిటల్‌లో కోలుకుంటున్న కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ బందరు పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావుని పరామర్శించిన ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే వెంకట నారాయణ ప్రసాద్ (అన్నా)...

## రూమర్స్ నమ్మవద్దు



స్టార్ డైరెక్టర్ రాజమౌళి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఓ సినిమాలో నటించనున్న విషయం తెలిసిందే. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందా అని సినీ ప్రియులంతా ఎదురు చూస్తున్నారు. దీనికి సంబంధించిన చిన్న విషయం బయటకు వచ్చినా అది క్షణాల్లో వైరల్‌గా మారుతోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్ కాస్టింగ్ గురించి ఓ వార్త సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. దీనిపై నిర్మాణ సంస్థ క్లారిటీ ఇస్తూ నోట్ రిలీజ్ చేసింది. 'రాజమౌళి-మహేశ్‌బాబు ప్రాజెక్ట్‌కు సంబంధించిన నటీనటుల ఎంపికపై రకరకాల వార్తలు వస్తున్నాయి. కొన్ని ఆంగ్ల వెబ్‌సైట్స్‌లో వెలువడిన కథనాలు మా దృష్టికి వచ్చాయి. కాస్టింగ్ డైరెక్టర్ వీరేన్ స్వామి సినిమాలో భాగమైనట్లు రాశారు. అందులో నిజం లేదు. ఈ మూవీకి సంబంధించి ఏ అప్‌డేట్ అయినా మేమే ఇస్తాం. ప్రొడక్షన్ హౌస్ నుంచి వచ్చే అధికారిక ప్రకటనను తప్ప మరే ఇతర అప్‌డేట్‌లను నమ్మొద్దు' అని శ్రీ దుర్గ ఆర్ట్స్ పేర్కొంది. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌కు 'మహారాజ్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇందులో ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ హీరోయిన్‌గా, హాలీవుడ్ ప్రముఖ నటుడు క్రిస్ హెమ్స్‌వర్త్ కీలకపాత్ర పోషించనున్నారని కూడా జోరుగా ప్రచారమవుతోంది. మరోవైపు మహేశ్‌బాబు కూడా ఈ సినిమా కోసం సిద్ధమవుతున్నారు. తన లుక్‌ను కూడా మార్చుకున్నారు.

## ప్రభాస్ పోస్ట్‌పై తర్జనభర్జనలు



### ఆ ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్ల ఆసక్తి

టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ పెట్టిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. చాలా అరుదుగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీంతో అది టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. 'డార్లింగ్స్.. ఎట్టకేలకు మన జీవితంలోకీ ఓ ప్రత్యేక వ్యక్తి రాబోతున్నారు. వెయిట్ చేయండి' అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో చెప్పిన ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఫ్యాన్స్ ఎక్స్‌లో షేర్ చేస్తున్నారు. ఆయన నటిస్తోన్న 'కల్కి' సినిమాలో కమల్ హాసన్ లుక్ రిలీజ్ చేయనున్నట్లు టాక్. ఈ సినిమా ప్రమోషన్స్ కోసమే ఈ పోస్ట్ పెట్టినట్లు సమాచారం. తనకు కమల్ హాసన్ అంటే ఎంత ఇష్టమో ప్రభాస్ ఇప్పటికీ చాలా సార్లు చెప్పారు. హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయే క్షణం. కమల్ హాసన్ లాంటి లెజెండరీ నటుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నా' అని అన్నారు. ఇప్పుడు కూడా కమల్ కోసమే ప్రభాస్ ఈ పోస్ట్ పెట్టినట్లు అర్థమవుతోంది. మరికొందరు మాత్రం ఆయన పెళ్లి గురించి పెట్టారని చర్చించుకుంటున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రానున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ. ఇందులో కమల్ హాసన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. ప్రభాస్‌కు జోడీగా దీపిక పదుకొణె నటిస్తుండగా పశుపతి, దిశాపటానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## డ్రాగన్ పేరు నిజమేనా?



ప్రశాంత్ నీల్ - ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఓ సినిమా రానున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను అధికారికంగా ప్రకటించి చాలా నెలలు అవుతోంది. అప్పటి నుంచి దీనిపై ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో ఫ్యాన్స్ మూవీ టీమ్‌ను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. 'ఎన్టీఆర్31'వర్కింగ్ టైటిల్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి 'డ్రాగన్' పేరు ఖరారు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పేరుతో కొన్ని పోస్టర్లు ఎక్స్‌లో దర్శన మిస్తున్నాయి. అక్టోబర్‌లో ఈ భారీ బ్జడెట్ మూవీ పట్టాలెక్కనున్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ ఈ చిత్రాన్ని కూడా రెండు భాగాలుగా తెరకెక్కించాలని భావిస్తున్నారట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక ప్రస్తుతం అటు ప్రశాంత్ నీల్ , ఇటు ఎన్టీఆర్ ఇద్దరూ వేర్వేరు సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రశాంత్ నీల్ 'సలార్2' పనుల్లో మునిగిపోయారు.

## లగ్గం మూవీ డబ్బింగ్ పార్ట్

టాలీవుడ్ యువ నటులు సాయిరోనక్, ప్రగ్యా నగ్రా జంటగా నటిస్తున్న చిత్రం 'లగ్గం'. పెళ్లి నేపథ్యంలో తెలుగు సంప్రదాయాలను కళ్లకు కడుతూ తెరకెక్కుతున్న ఈ సినిమాకు రమేశ్ చెప్పాల దర్శకత్వం వహిస్తుండగా.. నటకిరిటి రాజేంద్రప్రసాద్ చాలా రోజుల తర్వాత కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే తాజాగా ఈ మూవీ డబ్బింగ్ పనులు మొదలుపెట్టినట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. రాజేంద్రప్రసాద్ తన పాత్రకు డబ్బింగ్ చెబుతున్న ఫొటోను ఎక్స్ వేదికగా పంచుకుంది. ఈ సినిమాపై దర్శకుడు మాట్లాడుతూ.. పెళ్లి తాలూకు ఆటపాటలు, మర్యాదలు, భావోద్వేగాలతో సాగుతుంది. తెలంగాణ నేపథ్యంలో చక్కటి ప్రేమకథగా అలరిస్తుంది' అన్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాలో రోహిణి, సప్తగిరి, ఎల్బీ శ్రీరామ్, రఘుబాబు ముఖ్య పాత్రలు పోషిస్తుండగా.. వేణుగోపాల్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: బాల్‌రెడ్డి, సంగీతం: చరణ్ అర్జున్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: రమేష్ చెప్పాల.



## గేమ్ ఛేంజర్ తరువాతే బుచ్చిబాబుతో..



గ్లోబల్‌స్టార్ రాంచరణ్ హీరోగా, అగ్ర దర్శకుడు శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న 'గేమ్ ఛేంజర్' షూటింగ్ మొదలై చాలా కాలం అయినా ఇప్పటికీ ఓ కొలిక్కి రాలేదు. ఇటీవల తాజా షెడ్యూల్ మొదలు పెట్టారు. అక్టోబర్‌లో విడుదల చేయాలన్న తాపత్రయంతో శరవేగంగా చిత్రీకరణ చేస్తున్నారు. ఈ చిత్రం తర్వాత రామ్‌చరణ్ 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'ఆర్‌సీ 16' వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రం చేయబోతున్నారు. ఇటీవల గ్రాండ్‌గా ఈ చిత్రం పూజా రెగ్యులర్ షూటింగ్ ఇంకా మొదలు కాలేదు. దర్శకుడు బుచ్చిబాబు అయితే షూటింగ్ ఎప్పుడు మొదలు పెడదామా అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. అయితే 'గేమ్ చేంజర్' షూటింగ్ పూర్తి కాకుండా రాంచరణ్ ఈ సినిమా షూటింగ్ పాల్గొనకూడదని ఫిక్స్ అయ్యారట. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. 'ఆర్‌సీ 16' షూటింగ్‌ను జూనలో ప్రారంభించనున్నట్లు సమాచారం. ఇందులో కథానాయికగా జాన్వీ కపూర్ ఎంపికయ్యారు.ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.



విజయవాడ కేదారేశ్వరపేటలో వర్షపు నీటిమీద ప్రతిభింభించిన మామిడికాయల వ్యాపారస్తురాలి దృశ్యం

ఆంధ్రపత్రిక ఫొటో: సిహెచ్.విజయభాస్కర్

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com